RNI/APTEL/2023/85189

# పల్నాటి సాక్షి

ప్రజా వారధి పల్నాటి సాక్షి

జాతీయ తెలుగు దిన పత్రిక

పల్నాటి సాక్షి
జాతీయ తెలుగు దినపత్రిక
పల్నాటి సాక్షి తెలుగు డైలీ దినపత్రికలో పని చేయుటకు, ఆంధ్ర, తెలంగాణ, లోని పలు జిల్లాలకు రిపోర్టర్స్ కావలెను.
జిల్లా బ్యూరో, జిల్లా ఇన్‌చార్జ్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్, జిల్లా క్రైమ్ రిపోర్ట్, జిల్లా యాడ్స్ రిపోర్టర్, నియోజకవర్గ డివిజన్ ఇన్‌చార్జ్, నియోజకవర్గ ఆర్సి ఇన్‌చార్జ్, మండల రిపోర్టర్
ఆసక్తి ఉన్న రిపోర్టర్స్ ఈ నెంబర్‌కి కాల్ చేయగలరు
ఎడిటర్ సైదారావు : 8919255756
జిల్లా ఇన్‌చార్జ్ : జ్యోతిరాజు 9440538222, 8919137592

సంపుటి : 03 సంచిక : 123 ప్రచురణ : గుంటూరు సంపాదకులు : నంబూరి చిన్న సైదయ్య గురువారం 30-10-2025 పేజీలు: 8 వెల : రూ. 3/-

CIRCULATED AT ANANTAPUR, GUNTUR, KRISHNA, EAST & WEST GODAVARI, PRAKASAM, NELLORE, VISAKHAPATNAM, VIZIANAGARAM, KURNOOL, KADAPA, SRIKAKULAM, CHITTOOR

## తుపాను బాధితులకు

# ఆర్థికసాయం ప్రకటించిన ఏపీ ప్రభుత్వం

## మొంథా తుపాను బాధితులకు ఏపీ ప్రభుత్వం ఆర్థిక సాయం




2 లో

- పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి తొలి దశలో సాయం
- ప్రతి వ్యక్తికి రూ.1000, కుటుంబానికి గరిష్ఠంగా రూ.3000
- ఇళ్లకు వెళ్లే ముందు బాధితులకు నేరుగా నగదు అందజేత
- విపత్తు నిర్వహణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ
- గత వారం కోస్తాంధ్రను అతలాకుతలం చేసిన మొంథా తుపాను

అక్టోబర్ 29 పల్నాటి సాక్షి : :మొంథా తుపాను కారణంగా నిరాశ్రయులైన బాధితులను ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. తుపాను ప్రభావంతో పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న వారికి తక్షణ ఆర్థిక సాయం అందించాలని కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్రాల్లో ఉన్న ప్రతి వ్యక్తికి రూ.1,000 చొప్పున, ఒక కుటుంబానికి గరిష్ఠంగా రూ.3,000 వరకు నగదు అందించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయంపై విపత్తు నిర్వహణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. పునరావాస కేంద్రాల నుంచి బాధితులు తమ ఇళ్లకు తిరిగి వెళ్లే సమయంలో ఈ నగదును నేరుగా అందించాలని స్పష్టం చేశారు. మూడు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులు ఉన్న కుటుంబాలకు రూ.3,000 సాయం అందుతుంది.



## భారత్ - చైనా చర్చలు..

# సరిహద్దు ప్రాంతాల్లో శాంతి

ఢిల్లీ:అక్టోబర్ 29 పల్నాటి సాక్షి : భారత్ - చైనా సరిహద్దు ప్రాంతాల్లో శాంతిని నెలకొల్పడానికి ఇరు దేశాల మధ్య సైనిక చర్చలు జరిగినట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. చుషుల్-మోల్డో సరిహద్దుల్లో ఈనెల 25న భారత్ భూభాగంలో చర్చలు జరిగినట్లు తెలిపింది. సమావేశంలో తీసుకున్న నిర్ణయాల్లో భాగంగా.. ఏడు ఘర్షణ పాయింట్ల నుంచి ఇరువైపులా.. సైన్యాన్ని పూర్తిగా తొలగించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఐదు పాయింట్ల నుంచి.. పెట్రోలింగ్ పునఃప్రారంభమైందన్నారు. తూర్పు లడఖ్‌లోని సరిహద్దుల్లో ఉద్రిక్తత పూర్తిగా తగ్గిందని విదేశాంగ శాఖ అధికారులు స్పష్టం చేశారు.భారత్- చైనా సరిహద్దు ప్రాంతాల్లో సంయుక్తంగా శాంతిని కాపాడేందుకు అంగీకరించారని విదేశాంగ శాఖ అధికారులు పేర్కొన్నారు.

## భద్రాచలం సమీపంలో వాయుగుండం.. పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలర్ట్ జారీ



మిగతా 2లో...

అమరావతి, అక్టోబర్ 29 పల్నాటి సాక్షి : మొంథా తీవ్ర తుపాను గత రాత్రి కాకినాడకు దక్షిణంగా నరసాపూర్‌కు సమీపంలో తీరం దాటిందని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తర వాయువ్యదిశగా పయనిస్తూ క్రమంగా బలహీనపడి తీవ్ర వాయుగుండంగా మారి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను ఆనుకొని భద్రాచలం సమీపంలో కొనసాగుతుందని పేర్కొంది. దీని ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని స్పష్టం చేసింది. బుధవారం భారీ వర్షాలు పడుతాయని ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖ, అల్లూరి, అనకాపల్లి, ఏలూరు, పశ్చిమగోదావరి, గుంటూరు, బాపట్ల, కర్నూలు, కడప, నెల్లూరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది.

## మూసీ నదికి వరద పోటు

## 7 గేట్లు ఎత్తివేత



నల్లగొండ : అక్టోబర్ 29 పల్నాటి సాక్షి : నల్లగొండ జిల్లా కేతేపల్లి మండల పరిధిలోని మూసీ నదికి వరద పోటెత్తింది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో పాటు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నుంచి మూసీకి భారీగా వరద నీరు వచ్చి చేరుకుంటుంది.

మిగతా 2లో...

# అన్ని రేషన్ షాపులకు నిత్యావసర సరుకులు.. పవన్



అమరావతి,అక్టోబర్ 29 పల్నాటి సాక్షి : తుపాను ప్రభావిత ప్రాంత ప్రజలకు నిత్యావసర సరుకులను ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. తుపాను బాధిత కుటుంబానికి 25 కేజీల చొప్పున బియ్యాన్ని ఉచితంగా ఇవ్వాలని ఆదేశించింది. నిత్యావసర సరుకుల పంపిణీపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి, ఉపాధి కోల్పోయిన మత్స్యకారులు, చేనేత కార్మికులకు నిత్యావసరాలను ఉచితంగా అందించేందుకు కూటమి ప్రభుత్వం సన్నద్ధమైందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్దేశించిన విధంగా అధికార యంత్రాంగం నిత్యావసరాలను సమకూర్చిందని చెప్పారు.

మిగతా 2లో...

## జగన్ లండన్ పర్యటనపై

# సీబీఐ పిటిషన్..



హైదరాబాద్/అమరావతి,అక్టోబర్ 29: అక్రమాస్తుల కేసులో ప్రధాన నిందితుడు (ఏ1), ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లండన్ పర్యటనపై సీబీఐ వేసిన పిటిషన్‌పై న్యాయస్థానం ఈరోజు (బుధవారం) తీర్పు ఇచ్చింది. సీబీఐ వేసిన పిటిషన్‌ను కోర్టు డిస్మిస్ చేసింది. తన పెద్ద కుమార్తెను చూసేందుకు జగన్ ఈనెల 11న లండన్ వెళ్లిన విషయం తెలిసిందే.

మిగతా 2లో...

# ఏపీలో మొంథా

# తుపాను బీభత్సం...



- ఏపీ తీరాన్ని దాటిన తీవ్ర తుపాను మొంథా, పలు జిల్లాల్లో విధ్వంసం
- గాలుల బీభత్సానికి ఇద్దరు మృతి, భారీగా ఆస్తి, పంట నష్టం
- కోనసీమలో 20 వేల ఎకరాల్లో వరి పంట ధ్వంసమైనట్లు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి
- తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే, సమీక్ష
- పునరావాస కేంద్రాల్లోని బాధితులకు ఆర్థిక సాయం, నిత్యావసరాల పంపిణీ
- సహాయక చర్యల్లో పాల్గొంటున్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు

అక్టోబర్ 29 పల్నాటి సాక్షి : మొంథా తీవ్ర తుపాను ఆంధ్రప్రదేశ్‌ను అతలాకుతలం చేసింది. బుధవారం తెల్లవారుజామున రాష్ట్ర తీరాన్ని దాటిన ఈ తుఫాను పెను విధ్వంసం సృష్టించింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా, వేలాది ఇళ్లు, పంటలు, విద్యుత్ టవర్లు దెబ్బతిన్నాయి. తుపాను ధాటికి జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది.

మిగతా 2లో...

# మరో 48 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలి:

## మొంథా తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో మంత్రి లోకేశ్ సమీక్ష



- తుపాను సహాయక చర్యలపై దృష్టిసారించిన మంత్రి
- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం
- విద్యుత్ పునరుద్ధరణ, పంట నష్టం అంచనాపై ప్రత్యేక దృష్టి
- ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని సూచన
- దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు వెంటనే చేపట్టాలన్న ఆదేశాలు
- బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేయాలని దిశానిర్దేశం

2 లో

అక్టోబర్ 29 పల్నాటి సాక్షి :మొంథా తుపాను తీరం దాటిన నేపథ్యంలో, ప్రభావిత జిల్లాల్లో సహాయక చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. తుపాను అనంతర పరిస్థితులపై విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో హోంమంత్రి అనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్,

మొదటి పేజీ తరువాయి

# తుపాను బాధితులకు ఆర్థికసాయం ప్రకటించిన ఏపీ ప్రభుత్వం

రోజువారీ అవసరాలకు, అత్యవసర ఖర్చులకు ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.కోస్తాంధ్రను మొంథా తుపాను అతలాకుతలం చేసిన విషయం తెలిసిందే. భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వం ఇప్పటికే ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పిస్తోంది. తాజాగా ప్రకటించిన ఆర్థిక సాయం బాధితులకు కొంత ఊరట కలిగించే అంశం. అయితే ఇది కేవలం తక్షణ సాయం మాత్రమేనని, ఆస్తి నష్టానికి సంబంధించి పూర్తిస్థాయి పరిహారం అందించాలని స్థానిక ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

బాధితులు తమ స్థానిక అధికారుల ద్వారా ఈ సాయం పొందవచ్చని అధికారులు సూచించారు. తుపాను ప్రభావిత ప్రజలు తిరిగి సాధారణ జీవితం గడిపేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. బాధితుల పూర్తి వివరాలు, పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లను అధికారులు వేగవంతం చేస్తున్నారు.

# అన్ని రేషన్ షాపులకు నిత్యావసర సరుకులు.. పవన్

బియ్యం 25 కేజీలు (మత్స్యకారులకు, చేనేత కార్మికులకు 50 కేజీలు), కందిపప్పు కేజీ, పామాయిల్ ఒక లీటర్, ఉల్లిపాయలు కేజీ, బంగాళాదుంపలు కేజీ, పంచదార కేజీ చొప్పున అందిస్తారన్నారు. పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాలను అనుసరించి ఆ శాఖ అధికార యంత్రాంగం అన్ని రేషన్ షాపులకు వీటిని చేర్చిందని డిప్యూటీ సీఎం వెల్లడించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని 14,415 రేషన్ షాపుల్లో 1 లక్ష మెట్రిక్ టన్నుల బియ్యం, 3424 మెట్రిక్ టన్నుల పంచదారతో పాటు ఇతర నిత్యావసరాలను పంపిణీకి సిద్ధంగా ఉంచారన్నారు.

# మరో 48 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలి:

ఆర్టీజీఎస్ సెక్రటరీ కాటంనేని భాస్కర్ పాల్గొన్నారు. తుపాను నష్టం, సహాయక చర్యలపై లోకేశ్ అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, “రాబోయే 48 గంటల పాటు అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలి. తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని గృహాలు, వాణిజ్య సముదాయాలకు వందశాతం విద్యుత్ సరఫరాను తక్షణమే పునరుద్ధరించాలి. భారీ వర్షాల కారణంగా రహదారులపై పేరుకుపోయిన మట్టి, బురదను తొలగించేందుకు అగ్నిమాపక శాఖ చర్యలు తీసుకోవాలి” అని ఆదేశించారు.పంట నష్టం అంచనాలను వెంటనే రూపొందించాలని, దెబ్బతిన్న పంటలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని లోకేశ్ సూచించారు. మొంథా తీవ్ర తుపాను కారణంగా సంభవించిన ప్రాణ నష్టం, దెబ్బతిన్న నిర్మాణాలపై పూర్తి నివేదిక అందించాలని కోరారు. వర్షాల ధాటికి దెబ్బతిన్న వంతెనలు, కల్వర్టులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. చెరువులు, కుంటలు, కాలువ గట్లను పటిష్టపరిచేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.ముంపు ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. “అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. పాముకాటుకు ఉపయోగించే యాంటీ వీనం ఔషధాలను అన్ని ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచాలి. ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. తుపాను బాధితులు, మత్స్యకారులకు అవసరమైన నిత్యావసర సరకులను వెంటనే పంపిణీ చేయాలి” అని లోకేశ్ అధికారులను ఆదేశించారు.

# ఏపీలో మొంథా తుపాను బీభత్సం...

భారీ గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. కుండపోత వర్షాలకు వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. దీంతో కోస్తా జిల్లాల్లోని అనేక గ్రామాలు, పట్టణాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలుచోట్ల రోడ్లపైకి వరద నీరు చేరడంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి, నేలకొరిగిన చెట్లను, స్తంభాలను తొలగించే పనుల్లో నిమగ్నమయ్యాయి. ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

కాకినాడ, మచిలీపట్నం మధ్య నర్సాపురం సమీపంలో మొంథా తుపాను తీరాన్ని దాటినట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. ఆ తర్వాత క్రమంగా బలహీనపడి తీవ్ర వాయుగుండంగా, ఆపై వాయుగుండంగా మారింది. ఇది వాయవ్య దిశగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా పయనించి రాబోయే ఆరు గంటల్లో అల్పపీడనంగా బలహీనపడనుందని అధికారులు వెల్లడించారు.

## జగన్ లండన్ పర్యటనపై సీబీఐ పిటిషన్..

అయితే బెయిల్ షరతులను ఉల్లంఘిస్తూ జగన్.. తన సొంత ఫోన్ నెంబర్‌ను వెల్లడించలేదంటూ సీబీఐ పిటిషన్ దాఖలు చేసింది. లండన్ పర్యటనలో ఉన్న సమయంలో మాజీ సీఎంకు మూడు సార్లు కాల్ చేశామని.. కానీ ఆయన ఇచ్చిన నెంబర్ పనిచేయలేదని సీబీఐ తెలిపింది.

ఉద్దేశపూర్వకంగానే పని చేయని నెంబర్ ఇచ్చారని సీబీఐ వాదనలు వినిపించింది. ఇకపై జగన్ విదేశీ పర్యటనలకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వొద్దని కోర్టును అభ్యర్థించింది.

## భద్రాచలం సమీపంలో వాయుగుండం..పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలర్ట్ జారీ

కోస్తా జిల్లాల్లో గంటకు 60 నుంచి 70 గరిష్టంగా 80 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వెల్లడించింది. తీరం వెంబడి గంటకు 45 నుంచి 55 గరిష్టంగా 65 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. మత్స్యకారులు ఈరోజు, రేపు చేపల వేటకు వెళ్లారాదని వాతావరణ శాఖ హెచ్చరించింది. రాష్ట్రంలో అన్ని పోర్టులలో మూడవ నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేసింది. పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. రేపు ఉత్తరాంధ్రలోని అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

# పాపాయిపాలెంలో తుఫాన్ ప్రభావిత పంట పొలాల పరిశీలించిన

## – మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే కొండయ్య



వేటపాలెం / పల్నాటి సాక్షి అక్టోబర్ 29, మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన పంట పొలాలను వేటపాలెం మండలం పాపాయిపాలెం నందు బుధవారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య మరియు చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలిస్తూ, రైతుల సమస్యలను తెలుసుకుంటున్నామన్నారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని మంత్రి రవికుమార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు పులి వెంకటేశ్వర్లు, గవిని రమేష్, జంగిలి రామారావు, మాజీ సర్పంచ్ పులి వెంకటేశ్వర్లు, పులి హరికృష్ణ, మల్లవరపు హనుమంతు, ఆతిన అంకయ్య, ఆతిన నాగరాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వేళంగిలో కొప్పూరి చిట్టెమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన ముదునూరి




ప్రత్తిపాడు,(పల్నాటి సాక్షి): శంఖవరం మండలం గిరిజన గ్రామం వేళంగి సర్పంచ్ మేకల సుబ్బలక్ష్మి సత్యనారాయణ అత్తయ్య కొప్పూరి చిట్టమ్మ ఇటీవల కాలంలో అకాల మరణం చెందడంతో వారి కుటుంబాని పరామర్శించి ఆ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు,నరసాపురం పార్లమెంటు పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు భగవంతుణ్ణి ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో వేళంగి గ్రామం సర్పంచ్ మేకల సత్యనారాయణ,కొప్పూరి జోగిరాజు కొప్పూరి రాజబాబు,వైసీపీ నాయకులు,కోలా తాతబాబు,బొల్లు నాగేశ్వరరావు,జువ్వల దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

# మానవతా కర్లపాలెం శాఖ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ.



కర్లపాలెంపల్నాటి సాక్షి ప్రతినిధి అక్టోబర్ 29: తుఫాను పునరావస కేంద్రాల్లో ఉంటున్న వృద్ధులకి కర్లపాలెం మానవతా శాఖ వారు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ దుప్పట్ల పంపిణీ తూనుకుంట్ల జగదీష్ కుమార్, ఆలపాటి వెంకటరమణ, పెనుమత్స నాగ వర్మ రాజు, తూనుకుంట్ల లలిత బాబు. వారి సహకారంతో వీటిని అందించామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో భాగంగా నర్రా వారి పాలెం, ఉర్లమ్మకాలనీ, పరిసర ప్రాంతాల్లో ఉన్న 70 మంది కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మానవతా శాఖ అధ్యక్షులు తూనుగుంట్ల వెంకట సుబ్బారావు, కార్యదర్శి మందపాటి పరమానంద కుమార్, కోశాధికారి లలిత బాబు, కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇన కొల్లు పోలీసురావు, మానవతా శాఖ డైరెక్టర్ ఆట్ల బాలాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి సిద్ధమైన మున్సిపాలిటీ రోడ్డు

## ఇళ్లలోంచి బయటకు రాలేని పరిస్థితుల్లో ప్రజలు



పల్నాటి సాక్షి నాయుడుపేట ప్రతినిధి : తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపాలిటీ రోడ్డు వ్యవసాయానికి సిద్ధమైందని చుట్టుపక్కల ప్రజలు చేలోక్తులు విసురుతున్నారు.నిత్యం పట్టణ ప్రజలతో భారీ అతి భారీ వాహనాలు, ద్విచక్ర ఆటోలు కార్లతో రోజు వందలాది వాహనాలతో రద్దీగా ఉండే మునిసిపాలిటీ రోడ్డు ఇప్పుడు వ్యవసాయానికి సిద్ధంగా ఉన్నట్టుగా దర్శనమిస్తుంది. తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపాలిటీ లో ప్రధాన రహదారి అయిన పిచ్చిరెడ్డి తోపు పాత శ్రీ కాళహస్తి బైపాస్ రోడ్డు ఇప్పుడు వ్యవసాయానికి సిద్ధమైన భూమిల అడుసు బురదతో దర్శనమిస్తుంది. ఆర్ అండ్ బి శాఖకు చెందిన పట్టణంలోని ఈ రోడ్డు కొన్ని రోజుల క్రితం వరకు నాయుడుపేట మండలం మేనకూరు లోని సెజ్ కు వెళ్లే భారీ వాహనాల కారణంగా గుంతలు పడి ప్రజల రాకపోకలకు కొంత ఇబ్బందికరంగా ఉండేది. ప్రజల ఇబ్బందులను గుర్తించిన మున్సిపల్ శాఖ వారు ఈ గుంతలు పూడ్చి ప్రజలకు కొంత ఊరట కలిగించేందుకు పది లక్షలు మున్సిపాలిటీ నిధులతో పనులు ప్రారంభించి ఒక కాంట్రాక్టర్కు బాధ్యతలు అప్పగించారు.ఆ బాధ్యతలు ఛేజిక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించి ఈ రోడ్డును అతి తక్కువ ధరకు లభించే బూడిదని తీసుకొచ్చి పోసి అంతంత మాత్రంగా ఉన్న రోడ్డును పూర్తిగా నిరుపయోగంగా మార్చి ప్రజలకు ఏమాత్రం పనికిరాకుండా చేశాడు. ప్రజాధనం ఇంత వృధా అవుతున్న మునిసిపాలిటీ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులు నోరు మెదపడం లేదు.మునిసిపాలిటీ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఏఈ చంద్రశేఖర్, డి ఈ ఉప్పు.శ్రీనివాసరావు లను దీనిపై వివరణ కోరిన వారు ఏమాత్రం స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం గమనార్కం.ప్రజాధనం ఇలా వృధా అవుతుంటే అడ్డుకోవలసిన ఏ ఈ,డి ఈ లు తమకేమీ పట్టనట్టు ఇది అసలు సమస్య కానట్టు దీనితో వారికి ఎటువంటి సంబంధం లేనట్టు వివరిస్తున్నారు.ఈ పనులను పర్యవేక్షించాల్సిన అధికారి ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ డి ఈ ఉప్పు.శ్రీనివాసరావు నిర్లక్ష్య వైఖరి పై ఇప్పటికే పలు ఆరోపణలు ఉన్నాయి.ఆయన సరిగా కార్యాలయానికి రాడని ఒకవేళ వచ్చిన ఎంత సేపు కార్యాలయంలో ఉంటాడో ఎవ్వరికీ తెలియదని ఏ రోజు ఆయన ప్రజలకు అందుబాటులో ఉన్నది లేదని ఇలా అనేక ఆరోపణలు ఆయనపై ఉన్నాయి.ఈ పనులకు సంబంధించిన వివరాలు కోసం పలుమార్లు ఏఈ ని సంప్రదించిన ఆయన నిర్లక్ష్యం వహించడంపై పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.ఈ రోడ్డు పనుల నిమిత్తం మునిసిపాలిటీలోని ప్రజాధనమే గాక దాదాపుగా 15 లక్షల రూపాయలు పరిశ్రమల నుంచి వసూళ్లు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ రోడ్డు పట్టణ ప్రజలకంటే కూడా పరిశ్రమలకు అతి ముఖ్యమైనది కాబట్టి ఈ ఆరోపణలలో నిజం లేకపోలేదు అన్నది వాస్తవం. దాదాపుగా 25 లక్షల రూపాయలు వెచ్చించి ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేని రోడ్డును నిర్మించడం తో అధికారులు తీరుపై ప్రజలు అసహనం వ్యక్తం.కాంట్రాక్టర్ను సంతోష పెట్టడానికి అధికారుల జేబులు నింపుకోవడానికి ప్రజల జీవితాలను పణంగా పెడతారా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు పనులు ప్రారంభించక ముందు ఎంతో కొంత ఇబ్బంది పడుతూ తిరుగుతున్న ప్రజలు ఇప్పుడు పూర్తిగా వినియోగించుకోలేక పోతున్నామని బాధ పడుతున్నారు.ఇప్పుడు ఆ రోడ్లో భారీ వాహనాలు తప్ప కార్లు,ద్విచక్ర వాహనాలు,ఆటోలు,ప్రజలు తిరగలేని పరిస్థితులు నెలకొన్నాయి.సాక్షాత్తు సూళ్లూరుపేట ఎమ్మెల్యే ఇంటికి అతి సమీపంలో ఉన్న ఈ రోడ్డు ఇంత దుబ్బరంగా మారినా నాయకులు ఏ ఒక్కరు నోరు మెదపకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది.అవసరంలేని వాటికి కూటమి పాలనపై అవసరంలేని రాద్ధాంతం చేసే ప్రతిపక్ష నాయకులకు ప్రజాధనం ఇలా వృధా అయిపోతూ ప్రజలు ఇంతటి విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటుంటే ఎందుకు కనిపించడం లేదని ప్రతిపక్ష నాయకులు ఇప్పుడు ఎక్కడికి పోయారంటూ ప్రజలు నిందిస్తున్నారు.పై అధికారులు స్పందించి ఇలాంటి అవినీతికి పాల్పడ్డ అధికారులు పై చర్యలు చేపట్టి పరిస్థితులు చక్కనిద్దాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ముంపుకు గురైన పంట పొలాలని సందర్శించిన

## - మండల వ్యవసాయ అధికారి, పి వెంకట నరసయ్య

- అధిక వర్షాలలో వరి పంటలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి అవగాహన



రాజుపాలెం /పల్నాటి సాక్షి మండలంలోని కోటనెమలిపురి, నెమలిపురి, దేవరంపాడు, ఇనిమెట్ల మరియు రామిరెడ్డిపేట గ్రామాలలో ముంపుకు గురైన పొలాలు సందర్శించడం జరిగింది. ఈ క్షేత్ర సందర్శనలో భాగంగా మండల వ్యవసాయ అధికారి, శ్రీ పి వెంకట నరసయ్య మాట్లాడుతూ అధిక వర్షాలలో వరి పంటలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు పొలంలో వరి పంట అక్కడక్కడ పడిపోయిన చోట వరిని నిలబెట్టి కట్టవలెను పొలంలో వరి పంట మొత్తం పడిపోయిన చోట్ల పొలం నుంచి సాధ్యమైనంత వరకు నీటిని తొలగించాలి నీటిని తొలగించిన తర్వాత ప్రొపి కొనజోల్ ను ఎకరానికి 200 మిల్లీమీటర్లు పిచికారి చేసినచో గింజ రంగు మారకుండా మరియు పొడ తెగులు మానిపండు తెగులు రాకుండా నివారించవచ్చు. బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు గమనించిన ప్రాంతాలలో ప్లాంటామైసిన్ 1 మి.గ్రా ం కాపర్-2 గ్రా, ఒక లీటరు నీటిలో పైరుపై పిచికారి చేయాలి. సాధారణ సిఫారసుగా హెక్సా కొనజల్ 400మి.లీ / ఒక ఎకరానికి పిచికారి చేసి పొడ తెగులు ఆశించకుండా నివారించవచ్చు.పత్తిలో కాయ కుళ్ళు తెగులు మరియు ఆకు మచ్చ తెగుళ్లను నివారించడానికి 3 గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ ను లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, పి వెంకట నరసయ్య, రైతు భరోసా కేంద్రం సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నాయుడుపేటలో పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు..

## - నాయుడుపేట అర్బన్ సిఐ బాబి..




పల్నాటి సాక్షి / సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్లి తిరుపతి జిల్లా నాయుడుపేట అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించే రక్తదాన శిబిరంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చిన సిఐ బాబి... నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలలో గురువారం ఉదయం 8:30కు రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా నాయుడుపేట అర్బన్ సిఐ బాబి తెలియజేశారు...అనంతరం సిఐ మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం వారోత్సవాలలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించిన సిఐ బాబి... ప్రతి ఒక్కరు రక్తదానం చేసి మరొకరి ప్రాణాలు నిలబెట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేసిన అర్బన్ సిఐ బాబి... సేవే లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న పోలీసుల లక్ష్యాన్ని ప్రతి ఒక్కరు గుర్తించి రక్తదాన శిబిరంలో అర్బన్,రూరల్ ప్రజలు పాల్గొనాలని ప్రజలను కోరిన సిఐ బాబి మీడియా ద్వారా తెలియజేశారు...

## రామచంద్రపురం నియోజవర్గంలో మంత్రి సుభాష్ సుడిగాలి పర్యటన

- నేలకొరిగిన పంట పొలాలను పరిశీలించిన మంత్రి
- అన్నదాతకు అండగా ఉంటాం
- ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం
- పంట నష్టాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తా
- రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం
- సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు





రామచంద్రపురం/ కాజులూరు , పల్నాటి సాక్షి :- అన్నదాతలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ చిత్తశుద్ధితో ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, గాలివానలు, తుఫాన్ కారణంగా రామచంద్రపురం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నీట మునిగి, నేలమట్టమైన గ్రామాల్లో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. రామచంద్రపురం మండలం లోని ఓదూరు, కాజులూరు మండలం లోని చేదువాడ, తర్లంపూడి, శీల గ్రామాల్లో పంట పొలాలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ రైతులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. నియోజకవర్గంలో సుమారు 51 వేల 800 ఎకరాల్లో ఖరీఫ్ సాగవుతుందని, భారీ వర్షాలు, తుఫాను తాకిడికి 80 శాతం మేర పంట పొలాలు నేలమట్టం అయ్యాయని అన్నారు. పంట నష్టం వివరాలను ఒక సమగ్ర నివేదిక అందజేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అధైర్య పడవద్దు.. కూటమి ప్రభుత్వం మీకు అన్నివేళలా అండగా ఉంటుందని రైతులకు భరోసా ఇచ్చారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రామచంద్రపురం, కె. గంగవరం, కాజులూరు మండలాల్లో మొత్తం 51 వేల 800 ఎకరాల్లో ఖరీఫ్ పంటలు సాగులో ఉన్నాయని, అందులో సుమారు 41 వేల ఎకరాల్లో పంటలు నేలమట్టం అయినట్టు గుర్తించామన్నారు. ప్రస్తుతం పంటలు గింజ గట్టిపడే దశ నుండి పాలు నిండే దశలో ఉన్నాయన్నారు. పంటలు చేతికొచ్చే దశలో తుఫాన్, అకాల వర్షాల కారణంగా పంటలు నేలకొరిగి రైతాంగం ఆందోళన చెందుతున్నారని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పంటల పరిశీలనలు చేసి నష్టపోయిన రైతులకు అవసరమైన సహాయక చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. అన్నదాతలు కలత చెందవద్దని, రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతిగా ఉండి అన్నివేళలా ఆదుకుంటుందని , అన్నదాతలు ఆందోళన చెందవద్దని అన్నారు. మంత్రి సుభాస్ పంట నష్టాలను సీఎం దృష్టికి తీసుకెళ్లి తగు న్యాయం జరిగేలా చూస్తారని పేర్కొన్నారు. మంత్రి సుభాష్ వెంట కాజులూరు తహసిల్దార్ ఠాగూర్, వ్యవసాయ శాఖ అధికారి వి అశోక్, కాజులూరు మండల టి డి పి అధ్యక్షులు చవ్వాకుల నారాయణ మూర్తి ( డాక్టర్ బాబు ), కాజులూరు మండల టి డి పి తెలుగు రైతు అధ్యక్షులు సలాది నానాజీ , శీల సర్పంచ్ కోమలి వెంకట రమణ , కాజులూరు మండల జనసేన అధ్యక్షులు బొండా వెంకన్న , రంపాల రాజు , చంద్రు వీర్రాజు చౌదరి , నల్లాకుల సత్తిబాబు , వెలుగుబంట్ల శ్రీనివాసరావు , కొండమూరి సత్యనారాయణ , కోట తాతబ్బాయి , పెంకే అప్పారావు , మేడిశెట్టి పెద్ద , రెడ్డి శేషారావు , పలువురు అధికారులు, కూటమి పార్టీ నాయకులు తదితరులున్నారు.

## టీడీపీ నేత కిషోర్ కు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పరామర్శ

## - బాధితునికి ఎమ్మెల్యే రూ.10 వేలు ఆర్థిక సాయం



పల్నాటి సాక్షి / నూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ వరదయ్యపాలెం మండలం రాచర్లకు చెందిన తెలుగుదేశం పార్టీ నేత కడివేటి కిషోర్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో బుధవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కిషోర్ స్వగృహానికి చేరుకుని అతన్ని పరామర్శించారు. కిషోర్ తాజా ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనతరం రూ.10 వేలు నగదును ఎమ్మెల్యే ఆదిమూలం, బాధితుడు కిషోర్ కు ఆర్థిక సాయంగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కిషోర్ త్వరగా కోలుకోవాలని, మళ్ళీ ప్రజా జీవితం లోకి రావాలని ఎమ్మెల్యే ఆదిమూలం ఆకాంక్షించారు. కిషోర్ కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే బరోసా కల్పించారు.

## బైకు ఢీకొనడంతో చికిత్స పొందుతూ ప్రాణాలను వదిలేసిన పుల్లయ్య








పల్నాటి సాక్షి / సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలోని శేష సాయి కళ్యాణ మండపం ఎదురుగా ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ క్యాంపు కార్యాలయం సమీపంలో నేషనల్ హైవే రోడ్డు దాటుతున్న మన్నే ముత్తూరు పంచాయతీ గంపల కండ్రిగ గ్రామానికి చెందిన పల్లికొండ పుల్లయ్య అనే వ్యక్తి హైవేపై నడిచి వెళ్తుండగా నాయుడుపేట వైపు మోటార్ బైకు పై ఇద్దరు వ్యక్తులు అతి వేగంలో వస్తు ఢీకొనడంతో తీవ్రంగా రక్త గాయాలతో గాయపడ్డాడు..సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే విజయ శ్రీ వెంటనే స్పందించి రోడ్డుమీద రక్తపు మడుగులో పడి ఉన్న వ్యక్తిని స్వయంగా ఎమ్మెల్యే దగ్గరుండి హాస్పిటల్ కి తరలించారు.. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తీవ్రంగా గాయపడ్డ పల్లికొండ పుల్లయ్య మరణించాడు. సమాచారం తెలుసుకున్న సూళ్లూరుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

## ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం

## తిరుపతి రీజియన్ నూతన కమిటి నియామకం









పల్నాటి సాక్షి తిరుపతి ప్రతినిధి ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రీజనల్ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ కె.ఈ. శాస్త్రి తెలిపారు. స్థానిక తిరుపతి యూత్ హాస్టల్ నందు సంఘం అత్యవసర సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి అధ్యక్ష కార్యదర్శులుగా బి.సురేష్ నాయక్, పి. శ్రీనివాసులు, కోశాధికారిగా బి. వేంకటేశులుని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ప్రకటించారు. అలాగే ఉమ్మడి జిల్లాల గౌరవాధ్యక్షులుగా శ్రీ వి.మైఖేల్ ని, ముఖ్య సలహాదారుడిగా శ్రీ వి. ద్వారక తో పాటు రీజనల్ ఉపాధ్యక్షులుగా, సి.హెచ్. భానుప్రకాష్, ఎ. గంగయ్య, కె. వెంకటయ్యలను వర్కింగ్ ప్రెసిడెంట్గా డి. రమేష్ నాయక్, సంయుక్త కార్యదర్శులుగా, ఎ.జె.రాజా, ఎస్. ధనశేఖర్, అమరేష్, పి.వి.రమణయ్య, కె.లిల్లి, పి.బి. నాయక్, జె.ఎస్.పిళ్లై, పి. శేషగిరి మరియు 20 మంది కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎక్కుకున్నారు. కొత్తగా ఎన్నికైన ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు వి. మైఖేల్ మాట్లాడుతూ సంస్థలో షెడ్యూల్డ్ కులాల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు, చిత్తూరు జిల్లా రీజనల్ సెక్రటరీ ఆర్.ఎస్.జయప్రకాష్ మరియు డిపోల నాయకులు పాల్గొన్నారు.

## రెంటచింతలలో తుపాను విలయం

## - నేలవాలిన చేలు.. కూలిన చెట్లు





రెంటచింతల, పల్నాటి సాక్షి : గత రాత్రి తీరం దాటిన మొంథా తుఫాను రెంటచింతల మండలంలో విలయం సృష్టించింది. గత రాత్రి నుంచి తుపాను ప్రభావంతో ఏకధాటిగా వర్షం కురుస్తుండడంతో మండలంలోని వరి, పత్తి పంటలు వర్షాల ధాటికి నీట మునిగాయి. బుధవారం సాయంత్రం వరకు 5 సెం.మీ వర్షపాతం నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. తుపాను ధాటికి పలుచోట్ల విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకూలాయి. కోత దశలో ఉన్న వరి నేలవాలడం, తీత దశలో ఉన్న పత్తి వర్షాలకు తడవంతో రైతులకు తీరని నష్టం జరిగింది. గత రాత్రి నుంచి వర్షాలు కురవడంతో ఆర్టీసీ సర్వీసులు చాలావరకు నిలిపివేయడంతో ప్రధాన రహదారిపై రాకపోకలు స్తంభించాయి. నీటి ప్రవాహ ఉధృతికి పలు గ్రామాల సమీపంలోని వాగులు పొంగి పొర్లడంతో ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈదురు గాలుల తీవ్రతకు పలుచోట్ల చెట్లు నేలకొరిగి విద్యుత్ తీగలపై పడటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. రెంటచింతల మెయిన్ రోడ్డు బజార్లో చెట్టు నేలకూలి తీగలపై పడడంతో విద్యుత్ స్తంభం నేలకొరిగింది. అలాగే పలు ప్రాంతాల్లోని పంట పొలాల్లో విద్యుత్ స్తంభాలు కూలినట్లు ఏ ఈ మస్తాన్ వలి తెలిపారు. విద్యుత్ సిబ్బంది సత్వరమే స్పందించి సహాయక చర్యలు చేపట్టి చాలాచోట్ల విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. కాగా వర్షాలు ధాటికి సత్రశాల శైవక్షేత్రంలో కార్తిక మాసంలో రోజువారి చేపడుతున్న అన్నదాన కార్యక్రమం బుధవారం నిలిపివేశారు.

# రైతన్నలెవరు అధైర్య పడవద్దు. రైతన్నలకు అండగా కూటమి ప్రభుత్వం



గోకవరం/పల్నాటి సాక్షి ప్రతినిధి. మొంథా తుఫాన్ కారణంగా భారీ ఈదురు గాలులు భారీ వర్షాలు వల్ల కామరాజుపేట కొత్తపల్లి గ్రామాల్లో వరి పంటలు నేలకూలాయి. ఈ క్రమంలో గోకవరం మండల అధికారులు ఆర్ ఐ వల్లి, కామరాజుపేట గ్రామం రెవెన్యూ అధికారి ధర్మరాజు, గ్రామాల్లో నీటి మునిగిన వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వీఆర్వో ధర్మరాజు మాట్లాడుతూ మండల అధికారులు ఆదేశాల మేరకు గ్రామంలో నీటి మునిగిన వరి పంటలను, అలాగే ఈదురు గాలికి నేలకు ఒరిగిన పంటను పరిశీలించి మండల అధికారులకి సమాచారం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే రైతన్నలు ఎవరు అధైర్య పడవద్దని కూటమి ప్రభుత్వం రైతన్నలకు అండగా ఉంటుందని ధర్మరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామరాజుపేట గ్రామ రైతన్నలు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్న నేషనల్ హైవే టిప్పర్లు



కనిగిరి పల్నాటి సాక్షి కనిగిరి నుండి కందుకూరు కు వెళ్లే మార్గంలో నేషనల్ హైవే టిప్పర్లు ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారాయి. నేషనల్ హైవే సిబ్బంది కనీసం దుమ్ముదులి లేకుండ ట్యాంకర్లతో రోడ్డుకి ఇరువైపులా రోజుకి మూడుసార్లు వాటర్ కొట్టవలసిన బాధ్యత మర్చిపోయాయి. కనీసం సమయపాలన పాటించకుండా వాళ్ల ఇష్టం అనుసారంగా వచ్చి పోయే వాహనాలకు ఇబ్బంది కలిగిస్తున్నారు. మోటార్ సైకిల్ వాహనదారులు టిప్పర్ల వలన కంటిలో దుమ్ము ధూళి పడి కళ్ళు దెబ్బతింటున్నాయి. హైవే సిబ్బందికి ఎన్ని సార్లు చెప్పినా కూడా కనీసం తగు చర్యలు కూడా తీసుకోకుండా వాళ్ల ఇష్టం ఇష్టానుసారంగా టిప్పర్లను తిప్పుతున్నారు. ఉన్నత అధికారులు ఆలోచింపజేసి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామ పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారి ఆవేదనను గుర్తించి ట్యాంకర్లతో ఇరువైపులా నీళ్లు కొట్టించాలనిప్రయాణికులు కోరుచున్నారు. ఈ దుమ్ము వల్ల కళ్ళల్లో మట్టి పడి కళ్ళు పోయే ప్రమాదం ఉందని అంటున్నారు. హైవే వారు గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# జగ్గంపేట వార్డు సభ్యులు కోడూరి సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన జ్యోతుల నవీన్



కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 29: పల్నాటి సాక్షి ప్రతినిధి జగ్గంపేట మండలం సీతానగరం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు జగ్గంపేట గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కోడూరి సత్యనారాయణ, శివరామకృష్ణ ల తండ్రి వెంకట్రావు ఇటీవలే మరణించడంతో బుధవారం కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ సీతానగరంలోని సత్యనారాయణ స్వగృహంలో వెంకట్రావు చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. అనంతరం కోడూరి సత్యనారాయణ, శివరామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, బుర్రి సత్తిబాబు, పాండ్రంగి రాంబాబు, రాయి సాయి, కోడూరి రంగారావు, తాతినేని నాగేశ్వరరావు, పిండి రెడ్డమ్మ, కోడూరి శ్రీను, ఉప్పులూరి పల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరం లో ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్ట్ ను సందర్శించిన... ఎంపీ సానా సతీష్, ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్






జగ్గంపేట: పల్నాటి సాక్షి ప్రతినిధి మొంథా తుఫాను నేపథ్యంలో నిండుకుండలా ఉన్న ఏలేశ్వరం జలాశయాన్ని స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించిన రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు నహాయక చర్యలు చేపట్టి సమర్ధవంతంగా పనిచేసినఅధికారులని,సిబ్బందిని అభినందించిన ఎంపీ సానా సతీష్ఏలేరు జలాశయం దిగువన ఉన్న ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తామని ఎంపీ అన్నారు. మీడియా ప్రతినిధి వివరాలు అడగగా ఏలేరు ఆధునీకరణ ఎప్పటి కప్పుడు వాయిదాల పర్వం కొనసాగుతోంది అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్ళి ఆధునీకరణ పరిష్కారం చేస్తామని ఎంపీ అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక పాల్గొన్న కూటమి నాయకులు.

# వైసిపి చీరాల మండల అధ్యక్షులు బక్క అద్దంకి రెడ్డి ఆధ్వర్యంలో - నిత్యవసర సరుకులు పంపిణీ..



చీరాల / పల్నాటి సాక్షి అక్టోబర్ 29, చీరాల వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు ఆదేశాల మేరకు బుధవారం మండల పరిధిలోని పాతచీరాల పంచాయతీ పరిధిలో మొంథా తుఫాను వల్ల వరద ముంపుకు గురైన ప్రాంతాలలో నివాసం ఉంటున్న బాధిత కుటుంబాలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చీరాల మండల పార్టీ అధ్యక్షులు బక్క అద్దంకి రెడ్డి ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. మానవసేవే మాధవసేవ అని ప్రతి ఒక్కరూ ఆపదలో ఉన్నవారికి సహాయం చేయాలని అన్నారు. విపత్కర పరిస్థితిలో ఉన్న వారిని ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# ప్రజా శ్రేయసే ముఖ్యం. ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండండి. గోకవరం ఎస్ఐ పవన్ కుమార్.



గోకవరం/పల్నాటి సాక్షి ప్రతినిధి. ప్రభుత్వం ఆదేశాల మేరకు మొంథా తుఫాన్ సందర్భంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని గోకవరం ఎస్ ఐ పవన్ కుమార్ కోరారు. తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం కామరాజుపేట కొత్తపల్లి గ్రామంలో ఎస్ఐ పవన్ కుమార్ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బందితో మైక్ అనేస్మెంట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ పవన్ కుమార్ మాట్లాడుతూ గోకవరం మండలంలో తుఫాన్ బారిన పడకుండా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా బాటసారులు,ద్విచక్ర వాహనదారులు తుఫాను కారణంగా ఇంటి నుంచి బయటకు రావద్దని ఆయన హెచ్చరించారు. తప్పని పరిస్థితుల్లో బయటికి వచ్చిన చెట్లు వద్ద, పాడైపోయిన గృహాల వద్ద నిలవరాదని ఆయన సూచించారు. గోకవరం మండలంలో అన్ని గ్రామాలలో అన్ని విధాల పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున గ్రామ ప్రజలు గమనించి.ఏ విధమైన ప్రమాదం చోటు చేసుకున్న తక్షణమే గోకవరం పోలీస్ స్టేషన్ సిబ్బందికి తెలియపరచాలని ఎస్ఐ పవన్ కుమార్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గోకవరం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాలెం గ్రామంలో ఇల్లు కూలిపోయిన వరద బాధిత కుటుంబాల పరామర్శించిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్





కాకినాడ జిల్లా కిర్లంపూడి అక్టోబర్ 29 : పల్నాటి సాక్షి ప్రతినిధి కిర్లంపూడి మండలం తుఫాన్ ప్రభావంతో వీచిన గాలులకు కురిసిన వర్షాలకు పాలెం గ్రామంలో చిక్కిరెడ్డి సోమరాజ ఇల్లు కూలిపోయింది. అదే గ్రామంలో నమ్మిటి అనంతలక్ష్మిపెంకుటిల్లు పూర్తిగా కూలిపోయాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు . వారి కుటుంబాలను పరామర్శించారు . వారికి బియ్యం బస్తాలు నిత్యవసర సరుకులు ఆర్థిక సాయం అందించారు. క్లస్టర్ ఇంచార్జ్ పాఠం శెట్టి మురళీకృష్ణ, పాలెం గ్రామ టిడిపి నాయకులు ఆళ్ల రవి కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్నారు ఎవరు అధైర్య పడవద్దు అన్నారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా కూలిపోయిన ఇంటికి రేకుల షెడ్డు నిర్మాణానికి మెటీరియల్ అందిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని విధాల ఆదుకుంటారని ప్రభుత్వ సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, కిర్లంపూడి మండల టిడిపి అధ్యక్షులు వీరం రెడ్డి కాశిబాబు, తోట గాంధీ ఏలేరు డిసి వైస్ చైర్మన్ నీలం శ్రీను, అడబాల కొండబాబు దాడి సుబ్బారావు పోతుల సత్యనారాయణ తాసిల్దార్ చిరంజీవి ఎంపీడీవో హరికృష్ణ వీఆర్వోలు పాల్గొన్నారు.

# ఏలేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించేందుకు వెళ్లిన ఎంపీ సానా సతీష్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్,





కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 29: పల్నాటి సాక్షి ప్రతినిధి స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ చేరుకుని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ , జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఏలేరు వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జగ్గంపేట పార్టీ కార్యాలయంలో జగ్గంపేట నియోజకవర్గంలో వరదల వల్ల నష్టపోయిన రైతులు, ప్రజల వివరాలు తెలుసుకుని ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందించే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ ఎస్ అప్పలరాజు, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, తోట గాంధీ, జీనుమణి బాబు, కొత్త కొండబాబు, వీరం రెడ్డి కాశిబాబు, పైడిపాల సూరిబాబు, జాస్తి వసంత్, భూపాలపట్నం ప్రసాద్, అనుకుల శ్రీకాంత్, తోట గాంధీ, కొండ్రుతూ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఏలేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించేందుకు వెళ్లిన - ఎంపీ సానా సతీష్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్,



కాకినాడ జిల్లా / జగ్గంపేట అక్టోబర్ 29: పల్నాటి సాక్షి ప్రతినిధి స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ చేరుకుని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ , జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఏలేరు వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జగ్గంపేట పార్టీ కార్యాలయంలో జగ్గంపేట నియోజకవర్గంలో వరదల వల్ల నష్టపోయిన రైతులు, ప్రజల వివరాలు తెలుసుకుని ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందించే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ ఎస్ అప్పలరాజు, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, తోట గాంధీ, జీనుమణి బాబు, కొత్త కొండబాబు, వీరం రెడ్డి కాశిబాబు, పైడిపాల సూరిబాబు, జాస్తి వసంత్, భూపాలపట్నం ప్రసాద్, అనుకుల శ్రీకాంత్, తోట గాంధీ, కొండ్రుతూ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలకు అండగా వ్యవసాయ సహకార పరపతి సంఘం డైరెక్టర్. - ఈదిబిల్లి కొండబాబు.







గోకవరం/పల్నాటి సాక్షి ప్రతినిధి. తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం కామరాజుపేట శ్రీ వేణుగోపాల వ్యవసాయ సహకార పరపతి సంఘం డైరెక్టర్ ఈదుబిల్లి కొండబాబు ఆధ్వర్యంలో కొత్తపల్లి గ్రామంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ డైరెక్టర్ ఈదిబిల్లి కొండబాబు మాట్లాడుతూ జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, గోకవరం మాజీ ఎంపీపీ జనపరెడ్డి సుబ్బారావు ఆశీస్సులతో కామరాజుపేట శ్రీ వేణుగోపాల వ్యవసాయ సహకార పరపతి సంఘం డైరెక్టర్ గా రైతన్నలకు అన్ని విధాల ఆదుకుంటామని కొండబాబు తెలిపారు. మొంథా తుఫాన్ వల్ల రైతన్నలు ఎవరు అధైర్య పడవద్దు అని ఆయన రైతన్నలకు భరోసా కల్పించారు. అలాగే గ్రామ రెవెన్యూ అధికారులు ఈదురు గాలులకు కురుస్తున్న వర్షాలకు నీట మునిగిన వరి పంటలను నేలకూలిన వరి పంటలను తక్షణమే పరిశీలించి రైతన్నలకు నష్టం ఎంతవరకు చేకూరుతుందో తెలియపరచాలని రెవిన్యూ అధికారులను కొండబాబు కోరారు. కావున కొత్తపల్లి కామరాజుపేట మల్లవరం జగన్నాధపురం సూది కొండ శివరాం పట్నం గ్రామ రైతన్నలెవరు అధైర్పడవద్దని మీకు అండగా కూటమి ప్రభుత్వం,పెద్దలు జనపరెడ్డి సుబ్బారావు, రెవెన్యూ అధికారులు అండగా ఉంటారని ఆయన రైతన్నలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల రైతన్నలు పలువురు పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# జగ్గంపేట వార్డు సభ్యులు కోడూరి సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన జ్యోతుల నవీన్



కాకినాడ జిల్లా / జగ్గంపేట అక్టోబర్ 29: పల్నాటి సాక్షి ప్రతినిధి జగ్గంపేట మండలం సీతానగరం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు జగ్గంపేట గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కోడూరి సత్యనారాయణ, శివరామకృష్ణ ల తండ్రి వెంకట్రావు ఇటీవలే మరణించడంతో బుధవారం కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ సీతానగరంలోని సత్యనారాయణ స్వగృహంలో వెంకట్రావు చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. అనంతరం కోడూరి సత్యనారాయణ, శివరామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, బుర్రి సత్తిబాబు, పాండ్రంగి రాంబాబు, రాయి సాయి, కోడూరి రంగారావు, తాతినేని నాగేశ్వరరావు, పిండి రెడ్డమ్మ, కోడూరి శ్రీను, ఉప్పులూరి పల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాలెం గ్రామంలో ఇల్లు కూలిపోయిన వరద బాధిత కుటుంబాల పరామర్శించిన - కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్

కాకినాడ జిల్లా / కిర్లంపూడి అక్టోబర్ 29 : పల్నాటి సాక్షి ప్రతినిధి కిర్లంపూడి మండలం తుఫాన్ ప్రభావంతో వీచిన గాలులకు కురిసిన వర్షాలకు పాలెం గ్రామంలో చిక్కిరెడ్డి సోమరాజ ఇల్లు కూలిపోయింది.అదే గ్రామంలో సమ్మిటి అనంతలక్ష్మిపెంకుటిల్లు పూర్తిగా కూలిపోయాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు . వారి కుటుంబాలను పరామర్శించారు . వారికి బియ్యం బస్తాలు నిత్యవసర సరుకులు ఆర్థిక సాయం అందించారు. క్లస్టర్ ఇంచార్జ్ పాఠం శెట్టి మురళీకృష్ణ, పాలెం గ్రామ టిడిపి నాయకులు ఆళ్ల రవి కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్నారు ఎవరు అధైర్య పడవద్దు అన్నారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా కూలిపోయిన ఇంటికి రేకుల షెడ్డు నిర్మాణానికి మెటీరియల్ అందిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని విధాల ఆదుకుంటారని ప్రభుత్వ సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, కిర్లంపూడి మండల టిడిపి అధ్యక్షులు వీరం రెడ్డి కాశిబాబు, తోట గాంధీ ఏలేరు డిసి వైస్ చైర్మన్ నీలం శ్రీను, అడబాల కొండబాబు దాడి సుబ్బారావు పోతుల సత్యనారాయణ తాసిల్దార్ చిరంజీవి ఎంపీడీవో హరికృష్ణ వీఆర్వోలు పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రాలను పరిశీలించిన జిల్లా డిప్యూటీ జాయింట్ కలెక్టర్.




రేపల్లె,పల్నాటి సాక్షి, (అక్టోబర్ 29 ): మండలం పెనుమూడి గ్రామంలోని పునరావాస కేంద్రాన్ని బుధవారం జాయింట్ కలెక్టర్ సందర్శించారు. వసతి గృహంలో ఉన్న వ్యక్తులతో మాట్లాడి, సహాయ కేంద్రంలో సౌకర్యాలు మరియు ఆహార ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ స్టాంప్లో ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ స్టాపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగానే సత్య ప్రసాద్ సోదరుడు శివప్రసాద్ ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించారు. అనంతరం రెవెన్యూ డివిజన్ పరిధిలో, రేపల్లె నియోజకవర్గ పరిధిలో చేపట్టవలసిన కార్యక్రమాలపై కాసేపు సమీక్షించారు. వరద తీవ్రతతో పట్టణ ప్రజలు ఇబ్బందులు పడకూడదని, విద్యుత్తు, రహదారులను పునరుద్ధించాలని తెలిపారు. అదేవిధంగా గాలి తీవ్రత వలన పడిపోయిన చెట్లను వెంటనే యుద్ధ ప్రతిపాదికన తొలగింపు కార్యక్రమం చేపట్టాలని సూచించారు. పునరావాస కేంద్రాలలో ఉన్నటువంటి ప్రజలకు సౌకర్యాలను మెరుగ్గా చూడాలని సూచించారు. ఇంకా ఆమెతోపాటు తాసిల్దారు మోట్లతాసిల్దారు మొర్ల శ్రీనివాసరావు, రెవెన్యూ శాఖ సిబ్బంది, విద్యుత్తు, పోలీసు శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

# ఇంకొల్లు ఎస్సై సురేష్ కు ఎమ్మెల్యే ఏలూరి అభినందనలు..




ఇంకొల్లు / పల్నాటి సాక్షి అక్టోబర్ 29, ఇంకొల్లు మండలం కొనికి పంచాయతీ పరిధిలోని కట్టావారిపాలెం గ్రామంలో గర్భిణి ప్రాణాన్ని కాపాడిన ఇంకొల్లు ఎస్ఐ సురేష్ విశేష సేవకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అభినందనలు తెలిపారు. గర్భిణీ టి. కీర్తి పురిటి నొప్పులతో బాధపడుతుండగా వరద నేపథ్యంలో 108 అంబులెన్స్ వెళ్లే పరిస్థితి లేదు. మహిళా పోలీసుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఎస్ఐ సురేష్ వెంటనే స్పందించారు. తన సిబ్బంది, ఏఎన్ఎంల సహాయంతో స్వంత వాహనంలోనే గర్భిణిని ఇంకొల్లు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పిహెచ్సి తరలించారు. వైద్యురాలు టి. అంజలి తక్షణ చికిత్స అందించగా, కీర్తి ఇద్దరు పిల్లలకు జన్మనిచ్చింది. తల్లి%–%పిల్లలు ప్రస్తుతం క్షేమంగా ఉన్నారు. మెరుగైన వైద్యం కోసం వారిని 108 అంబులెన్స్ ద్వారా ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. పోలీస్ విభాగం ప్రజాసేవలో ముందుంటుందనే నిదర్శనంగా ఎస్ఐ సురేష్ వ్యవహరించారు. ఎమ్మెల్యే ఏలూరి, సురేష్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఆకాంక్షించారు.

# వాగులో కొట్టుకుపోయిన మున్నాని కాపాడిన: ఎస్సై జీవి చౌదరి ఎస్సై కి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి




పర్చూరు / పల్నాటిసాక్షి అక్టోబర్ 29, పర్చూరు పట్టణానికి చెందిన మున్నా అనే యువకుడు పర్చూరు%–%గుంటూరు రోడ్డులోని బ్రిడ్జి సమీపంలో వాగులో కొట్టుకుపోయిన ఘటన కలకలం రేపింది. సమాచారం అందుకున్న పర్చూరు ఎస్ఐ జి.వి. చౌదరి తన పోలీస్ సిబ్బంది మరియు ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని తక్షణ చర్యలు ప్రారంభించారు. వాగులో నీటి ప్రవాహం ఉధృతంగా ఉన్నప్పటికీ ఎస్ఐ చౌదరి ధైర్యంగా వాగులోకి దిగి, బృందం సహకారంతో యువకుడిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. అనంతరం మునిని పర్చూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేశారు. ఎస్ఐ చౌదరి, పోలీస్ సిబ్బంది చూపిన సేవా మనసు, ధైర్యసాహసం ప్రజల ప్రశంసలను పొందాయి. ఈ ఘటనపై పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పందిస్తూ, ఎస్ఐ చౌదరి చేసిన సాహసోపేత చర్య ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలను రక్షించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుండటం గర్వకారణమని ఆయన అన్నారు. తక్షణ స్పందనతో యువకుడి ప్రాణాలను కాపాడిన ఎస్ఐ చౌదరి, పోలీస్ సిబ్బంది, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలకు ఎమ్మెల్యే ఏలూరి అభినందనలు తెలిపారు.

# తుఫాన్ నేపథ్యంలో పునరావాస కేంద్రాలను పరిశీలించిన – మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే, నామన



బాపట్ల / పల్నాటి సాక్షి అక్టోబర్ 29,మొంథా తుఫాన్ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన పునరావస కేంద్రాలలో కొండుబొట్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సహాయ చర్యల లో భాగంగా బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ఆహ్వానం మేరకు. పునరావస కేంద్రంలో ఏర్పాటు చేసిన సహాయక చర్యలలో భాగంగా కేంద్రాలలో సౌకర్యాలను పరిశీలించిన బాపట్ల జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారధి మరియు శాసనసభ్యులు పేగేసిన నరేంద్ర వర్మ రాజు తదుపరి పాఠశాల యొక్క అభివృద్ధి కొరకు దృష్టి సాలిచాలని మరియు గ్రామంలోని ఇల్లు లేని వారికి గృహ నిర్మాణాలు కల్పించాలని శివన్నారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సేల్ సభ్యురాలు బాపట్ల ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సభ్యురాలు జిడుగు విజయమాధురి, టీడీపీ నాయకులు పల్లం సరోజినీ,అకిశెట్టి నాగమల్లేశ్వరి, మద్దుల ఏడుకొండలు, ఉమ్మారెడ్డి వెంకటేష్, పర్వతరెడ్డి రామాంజనేయులు, పోలేరమ్మ తల్లి దేవస్థానం కోశాధికారి రాగం శివరాంప్రసాద్ నామన శ్యామ్ కుమార్, కాటూరి రత్నకుమార్,జిడుగు రాజేష్, సిగిరిశెట్టి సంజయ్ నాయుడు, జనసేన నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థులను మోసం చేస్తున్న – కూటమి ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య



పల్నాటి సాక్షి సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ సీఎం, వైయస్ఆర్సీపీ అధ్యక్షులు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు... మాజీమంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు డాక్టర్ శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి సూచనలు మేరకు... పెళ్లకూరు మండలంలోని, చింతపూడి, పుల్లూరు, ముమ్మారెడ్డిగుంట,మూడు గ్రామాలలో పార్టీ నాయకులతో కలిసి ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించి, కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తూ వారి సంతకాలు సేకరిస్తున్న మాజీ సూళ్లూరుపేట ఎంఎల్ఏ, వైయస్సార్సీపీ సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య పేదలకు మెరుగైన వైద్యం మరియు పేద విద్యార్థులకు ఉచిత వైద్యవిద్యను అందించాలనే సంకల్పంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్సీపీ పాలనలో కేవలం రెండేళ్లలో 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టారన్నారు. అందులో 5 కాలేజీల్లో అడ్మిషన్లు కూడా ప్రారంభమయ్యాయని, మరో రెండు పూర్తి దశకు చేరుకున్నాయని తెలిపారు మిగిలిన 10 మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం పూర్తి చేసి పేదలకు అందుబాటులోకి తీసుకురావాల్సింది పోయి, వాటిని ప్రైవేటుపరం చేసేందుకు పన్నుతున్న కుట్రలు అన్ని ఇన్ని కావన్నారు. పేదలంటే చంద్రబాబుకు ఎందుకంత చులకన అర్థం కావడం లేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తి వైఫల్యం, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పూర్తిచేయడం నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. తన అనుచరులకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను అప్పజెప్పి తద్వారా వేలకోట్లు దండుకోవాలని చూస్తున్న ద్రోహి చంద్రబాబు అని ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం మొదలైందని, చంద్రబాబు నిర్ణయాన్ని మార్చుకోకపోతే ప్రజలకు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. కోటి సంతకాల సేకరణ ఇప్పటికే చేపట్టడం జరిగిందని, వాటిని గవర్నర్ కు అందిస్తామని... అలాగే నవంబర్ 04వ తేదీన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్టీ నాయకులు, ప్రజలు, అనుబంధ విభాగాలతో కలిసి ప్రజా ఉద్యమ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలియజేశారు. ఈ సభకు వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి , మండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం , ఎంపీపీ శేఖర్ రెడ్డి , జడ్పిటిసి సన్నం ప్రిస్కిల్లా , మరియు సర్పంచులు,వైయస్సార్ సీపీ నాయకులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు....

# నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది.





బాపట్ల జిల్లా ఇంచార్జ్, పల్నాటి సాక్షి ( అక్టోబర్ 29): తుఫాను ప్రభావం వల్ల నష్టపోయిన రైతులను ప్రజలను ఆదుకోవ డానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి మరియు జిల్లా ఇన్ ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. బుధవారం బాపట్ల నియోజకవర్గంలో తుఫాను వల్ల దెబ్బతిన్న వరి, మిర్చి పొలాలను రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి కోలుసు పార్థసారథి మరియు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో తుఫాను ప్రభావాన్ని 36 గంటలముందు నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్.టి.జి.ఎస్ ద్వారా నియోజకవర్గ స్థాయి మండల స్థాయిలో పర్యవేక్షించారని ఆయన చెప్పారు. తుఫాను కొంతమేర ప్రజలను నష్టపరిచి నప్పటికీ ఎక్కడ కూడా ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగలేదని మంత్రి చెప్పారు. తుఫాను తీవ్రత తగ్గిపోయిందని నష్టపోయిన రైతుల పంట వివరాల అంచనాలు తయారు చేయవలసిందిగా వ్యవసాయశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశామని ఆయన చెప్పారు. తుఫాను ప్రభావం వల్ల పడిపోయిన విద్యుత్ స్తంభాలను బుధవారం సాయంత్రంలోగా వాటి స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. తుఫాను వల్ల దెబ్బతిన్న వ్యవసాయ పంటలు ఉద్యాన పంటల రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన చెప్పారు. తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపారం పరిహారం అందించ డానికి చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భం గా చెప్పారు. తుఫాను వల్ల దెబ్బ తిన్న గృహాల యజమాను లకు నష్ట పరిహారం అందించాలని ఆయన చెప్పారు. వ్యవసాయ, ఉద్యానవన పంటల నష్టాలను అంచనా వేయడానికి అధికార బృందాలను పంపిస్తామని ఆయన చెప్పారు. తుఫాను ప్రభావం వల్ల దెబ్బతిన్న వ్యవసాయ ఉద్యానవన రైతుల వివరాలను తయారు చేయాలని ఆయన చెప్పారు. అడివి పల్లిపాలెం గ్రామంలో మత్స్యకారులకు అవసరమైన గృహ నిర్మాణాలు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఇప్పటికే సొంత స్థలాలు కలిగిన మత్స్యకారులకు వెంటనే గృహాలు మంజూరు చేస్తామని మంత్రి చెప్పారు. నివాస స్థలాలు లేని మత్స్యకారులకు భూముల సర్వే చేపట్టి నివాస స్థల పట్టాలు మంజూరు చేస్తామని ఆయన చెప్పారు. పట్టాలు మంజూరు చేసిన తర్వాత మత్స్యకారులకు పి.ఎం.ఏ.వై 2.0 పథకం క్రింద గృహాలు మంజూరు చేస్తామని ఆయన చెప్పారు. అడవిపల్లెపాలెంగ్రామంలో ప్రజలకు త్రాగునీటి సరఫరా చేయడానికి చర్యలు తీసుకుంటా మని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. అనంతరం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో తుఫాను ప్రభావం వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో తుఫాన్ వల్ల ప్రజలకు జరిగిన విద్యుత్ అంతరా యాన్ని సాయంత్రం లోగా పునరుద్ధరణ చేస్తామని ఆయన చెప్పారు. జిల్లాలో తుఫాను వల్ల 100 విద్యుత్ స్తంభాలు విరిగి పోయాయాని వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టామన్నారు. అద్దంకి గుండ్లకమ్మ నదిలో నీటిని విడుదల చేయడానికి ముగ్గురు సిబ్బంది ప్రాజెక్టు వద్దకు వెళ్లారని ప్రమాదవ శాత్తు గేట్లలో ఇరుక్కుపోయారని ఆయన చెప్పారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా ముగ్గురు సిబ్బందిని గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్ల నుండి వారిని బయటికి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఎక్కడ కూడా ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని మంత్రి చెప్పారు. బాపట్ల నియోజకవర్గంలోని పాండురంగాపురం, అడవిపల్లెపాలెం గ్రామంలో మంత్రులు రైతులతో మాట్లాడారు. పంటలు నష్టపోయిన వరి మరియు మిర్చి రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి పి. గ్లోరియా, బాపట్ల తాసిల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

# నీట మునిగిన ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్ వినోద్ కుమార్.





బాపట్ల జిల్లా ఇంచార్జ్, పల్నాటి సాక్షి ( అక్టోబర్ 29 ): తుఫాను ప్రభావంతో నీట మునిగిన ప్రాంతాలను సందర్శించి నీటి తరలింపు పై అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పలు సూచనలు చేశారు. బుధవారం, పర్చూరు వాగు వరద ఉధృతిని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా తుఫాన్ ప్రభావంతో పర్చూరు వాగు వరద ఉధృతికి పర్చూరు, నాగులపాలెం వరదముంపుకు గురిఅయినందున చీరాల - చిలకలూరిపేట హైవే ను పర్చూరు వద్ద సుమారు 10 మీటర్లు వెడల్పు మేర రెండు చోట్ల యుద్ధప్రాతిపదికన కాలువ త్రవ్వించి నీటిని దిగువకు తరలించుటకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ చర్యలు తీసుకున్నారు. పర్చూరు నుండి ఉప్పుటూరు వెళ్లే మార్గంలో పర్చూరు వాగు ఉధృతికి నీరు రోడ్డు పై ప్రవహిస్తున్నందున రోడ్డు పై ప్రజల రాకపోకులను నిషేధించాలని, కలెక్టర్ సూచించారు. కారంచేడు తహసిల్దార్ కార్యాలయంను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సందర్శించి పర్చూరు వాగు ప్రవాహమును మ్యాపు ద్వారా పరిశీలించారు. పర్చూరు వాగు ఉధృతం గా ఉందని పర్చూరు వాగు తీర ప్రాంతంలో ఉన్నటువంటి గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రానికి తరలించాలని, పర్చూరు వాగు ప్రవాహ ఉధృతిని పొలాల్లోకి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని కారంచేడు తాహసిల్దార్ కు, చీరాల డ్రైనేజీ సబ్ డివిజన్-2 ఎడబ్ల్యూఈ కు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పర్చూరు మండల ప్రత్యేక అధికారి లవన్న, నేషనల్ హై వే డి ఈ శ్రీనివాసరావు,చీరాల డ్రైనేజీ సబ్ డివిజన్ నెంబర్ 2 డిఈ మల్లికార్జునరావు, పర్చూరు తాసిల్దార్ బ్రహ్మయ్య, కారంచేడు తాసిల్దార్ నాగరాజు, డ్రైనేజీ శాఖ ఏఈలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు.



రేపల్లె పల్నాటి సాక్షి( అక్టోబర్ 29): రేపల్లె మండలంలోని కారుమూరు, మరియు వివిధ గ్రామాల లో మండల వ్యవసాయ అధికారి మరియు తహసీల్దార్ వరి పంటలను పరిశీలించారు. తదుపరి చేపట్టాల్సిన చర్యలు తెలియ పరిచారు. ముక్యం గా పూత దశకు ముందు నుండి పూత దశలో తెగుళ్ల నివారణకు రైతులు చేను యొక్క పరిస్థితిని బట్టి పురుగు మరియు తెగుళ్ల ఉధృతిని బట్టి సరి అయిన సస్య రక్షణ చేపట్టుకోవాలన్నారు. బ్యాక్టీరియా ఎండాకు తెగులుకనిపిస్తే ప్లాంటోమైసిన్ 1 మి.లీ/లీటరు ం కొసైడ్ ( కాపర్ హైడ్రాక్సయిడ్) 2గ్రా/లీటరు నీటికి కలిపిపిచికారీ చేయాలన్నారు. నీరు తగ్గిన తరువాత హెక్సాకోనాజోల్ 400 మి.లీ/ ఎకరాకులేదాప్రోపికోనాజోల్ 200 మి.లీ/ఎకరాకుపిచికారీ చేయడం ద్వారా మాగుడు తెగులు వ్యాప్తి తగ్గుతుందన్నారు. మానిపండు తెగులు వ్యాప్తి నివారించడానికి ఎకరాకు 200 మి.లీ. ప్రోపికోనాజోల్ పిచికారీ చేయాలన్నారు. ఆకుముడత పురుగు నివారణకు ఎకరాకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 400గ్రా. లేదా క్లోరాన్ట్రిప్రోల్ 60 మి.లీ 200 లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు.దోమపోటు, మాగుడు తెగులు మరియు మానిపండు నివారణకు ఎకరానికి ప్రోపికోనజోల్ 200 మిల్లి ంపైమెట్రోజాన్ 120 గ్రా లేదా ప్రోపికోనజోల్ 200 మిల్లిం96 మిల్లీ ట్రైఫ్లుమెజోపైరం 10 ఎస్ సి పిచికారీ చేసుకోవాలన్నారు. తక్కువ సమయంలో, ఎక్కువ విస్తీర్ణంలో పిచికారీకి అందుబాటులో ఉన్న డ్రోన్ లను ఉపయోగించుకోవాలన్నారు.కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# రేపల్లె పట్టణంలో తుఫాన్ వల్ల వర్షం నీటి మధ్యలో ఉన్న గృహాలు పరిశీలన.

## ఉపాధి కోల్పోయిన ప్రతి కుటుంబాని ప్రభుత్వం ఆదుకోవాలి.





రేపల్లె, పల్నాటి సాక్షి ( అక్టోబర్ 29): పట్టణంలో 20వ వార్డు ఐబీపీ పెట్రోల్ బంక్ వెనక కాలనీ, పీఎంఏవై ఎన్టీఆర్ నగర్(పాత జగన్ కాలన),8 వార్డు రాజేష్ హాల్ వెనుక, నేతాజీ కాలనీ పలు ప్రాంతంలో తుఫాన్ వల్ల వర్షం నీటిలో పూర్తిగా మునిగిన గృహాలను,మరియు పునరావస కేంద్రాలను సిపిఎం పార్టీ నాయకులు పరిశీలించిన అనంతరం సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ తుఫానుతో ఉపాధి కోల్పోయిన ప్రతి ఒక్కరిని రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలి,రేపల్లె పట్టణంలో పునరావసకేంద్రాల్లో ఉన్నటువంటి అందరి పేర్లు నమోదుచేయాలి, పునరావస కేంద్రాలో ఉన్న వాళ్ళే కాకుండా వర్షం నీటి మధ్యలో బయటికి రావడానికి వీలు లేకుండా నివాసం ఉన్నా ఎన్టీఆర్ నగర్ లో అన్ని కుటుంబాలు, 20వ వార్డు పరిధిలో ఐబీపీ పెట్రోల్ బంక్ వెనక సొసైటీ భూముల్లో ఉన్న అని ఇళ్ల చుట్టూ పూర్తిగా మోకాళ్లలోతు నీళ్ల మధ్య నివాసం ఉన్నారు,ఉపాధి కోల్పోయారు అధికారులు పునరావసకేంద్రానికి వచ్చిన వారికి పేర్లు మాత్రమే నమోదు చేస్తాం అనటం సమంజసం కాదు,రేపల్లె పట్టణంలో పలు ప్రాంతాల్లో నీట మునిగిన అన్ని కుటుంబాలకు 25 కేజీల బియ్యం,నిత్యవసర సరుకులు,ప్రతి కుటుంబానికి 5000రూ నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలి,నీళ్ల మధ్య నివాసం ఉన్న అన్ని వార్డుల్లో కూడా అంటువ్యాధులు రాకుండా నీళ్లు వెంటనే తోడించి,బ్లీచింగ్ చల్లించాలి. తుఫాన్ ని సమర్ధవంతంగా రేపల్లె పట్టణంలో ఎదుర్కోవడానికి,తక్షణం చెట్లు తొలగింపు లాంటి చర్యలుకి నిరంతరం చొరవ చేసినా మున్సిపల్,రెవిన్యూ అధికారులు,స్థానిక రాష్ట్ర మంత్రివర్యులు అనగాని.సత్యప్రసాద్ కార్యాలయ ప్రజా ప్రతినిధులుకి సిపిఎం పార్టీగా ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము,అదే చొరవతో ఉపాధి కోల్పోయి వివిధ రూపాల్లో నష్టపోయిన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందించడం కోసం కూడా ప్రజాప్రతినిధులు కూడా చొరవ చేయాలని కోరుతున్నాము అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు జి.దానియేలు,డి.అగస్టీన్, కే.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన ఎం యల్ ఏ. బి యన్ విజయకుమార్



సంతనూతలపాడు అక్టోబర్ 29 పల్నాటి సాక్షి మొంథ తుఫాన్ ఎఫెక్ట్ కు సంతనూతలపాడు పెద్ద చెరువు అలుగు ఉధృతంగా ప్రవహిస్తూ కర్నూల్ రోడ్డుపై ప్రవహిస్తోంది దీంతో రాక పోకలు స్తంభిస్తున్న సందర్భంగా సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు. బి. ఎన్.విజయ్ కుమార్ సంఘటన ప్రాంతానికి చేరుకొని పరిస్థితి పై ఎస్ ఐ అజయ్ బాబుతో మాట్లాడారు. ప్రాణ నష్టం జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.చెరువు కట్ట పరిస్థితి పై సంబంధించిన అధికారులతో మాట్లాడారు. పునరావాస కేంద్రాల్లో తల దాచుకున్న వారికీ అన్ని సౌకర్యాలు కల్పించి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే విజయ్ కుమార్ అన్నారు.

# కుల వివక్షత, అధికార అహంకారం, అసూయ తోనే ప్రవీణ్ అసత్య ఆరోపణలు....!

- గ్రామ పంచాయతీ లో నిధుల దుర్వినియోగం జరగలేదు....!
- వాటర్ ట్యాంక్, రోడ్డు కు రెండవ సారి బిల్లులు కట్టుకధ...
- దమ్ముంటే రుజువు చేయి..?
- నీపై చట్ట రిత్యా చర్యలు తప్పవు..!
- ఆధిపత్యం కోసం తపన పడుతున్నాడు.....?
- నా ముందు నీ ఆటలు సాగవు...!
- లగడపాటి ప్రవీణ్ కు సర్పంచ్ పద్మ కుమారి హెచ్చరిక....




నుగంచిప్రోలు//ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, పల్నాటి సాక్షి పెనుగంచిప్రోలు గ్రామ పంచాయతీ లో నిధుల దుర్వినియోగం జరిగింది అని 14 వ వార్డు సభ్యుడు తెలుగు దేశం పార్టీ నాయకుడు లగడపాటి ప్రవీణ్ చేసిన అసత్య, ఆరోపణలు కుల వివక్షత తో అధికార అహంకారం తో, అసూయ తో చేసినవి అని పెనుగంచిప్రోలు గ్రామ పంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి అన్నారు. పెనుగంచిప్రోలు గ్రామ పంచాయతీ కార్యాలయం లో మంగళవారం ఆమె విలేకరుల తో మాట్లాడారు. ఎప్పుడో కట్టిన వాటర్ ట్యాంకు, ఎప్పుడో వేసిన రోడ్డు కు 50 లక్షల బిల్లులు డ్రా చేసినట్లు అసత్య, అబూత కల్పన తో తప్పుడు సమాచారం అధికారులకు, మీడియా కు ప్రవీణ్ అందించాడని ఆమె ఆగ్రహం వ్యక్తం చేసారు. దమ్ముంటే అతను చేసిన ఆరోపణలు రుజువు చేయాలి అని సర్పంచ్ డిమాండ్ చేశారు... ఒక ట్యాంక్ కు బిల్లు చేయాలి అంటే ఏ ఇ, డి ఇ,ఈ ఈ, ఎస్ ఇ,ల సంతకం, ఎం బుక్ చేయాలి. అని ఆలా రెండవ సారి బిల్లులు ఎలా చేసుకుంటా రని ఆమె ప్రశ్నించారు. ప్రవీణ్ చేసిన ఆరోపణలు పచ్చి అబద్ధం అని ఆమె అన్నారు. ఇటీవల పెనుగంచిప్రోలు గ్రామం ఎన్ టీ ఆర్ జిల్లా లో ఉత్తమ గ్రామ స్వచ్ఛ అవార్డు వచ్చింది అని, శానిటేషన్ లో ఐ వి ఆర్ ఎస్ సర్వే లో పెనుగంచిప్రోలు జిల్లా లో మొదటి స్థానం సాధించి%శీ%దని, ఆమె చెప్పారు. ఇటీవల యాస్పిరేషన్ బ్లాక్ ప్రగతి పరిశీలన కోసం కేంద్రం నుండి వచ్చిన టీమ్ అధికారి కూడ పెనుగంచిప్రోలు పారిశుధ్య, విధానం, పరిపాలన ను ప్రసంశించారని, ఒక దళిత మహిళ పాలన లో ఇంత మంచి పేరు, అవార్డు రావడం జీర్ణించు కోలేక, అసూయ, కులతత్త్వం తో గ్రామానికి చెడ్డ పేరు తెచ్చేందుకు అతని స్నేహితులతో కలసి కుట్రలు కుతంత్రాలు చేస్తూ వేదిస్తూ తన కు ప్రజల లో గౌరవం పోగొట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడని ఆరోపించారు. ప్రజలు ఇటువంటి పుకార్లు నమ్మ వద్దని ఆమె చెప్పారు. గ్రామ అభివృద్ధి, ధ్యేయం గా తను రాజకీయాలకు అతీతంగా పనిచేశానని, చేత నైనా పనులు చేసి గ్రామాన్ని జిల్లా స్థాయి లో అగ్రస్థానం లో నిలిపానని సర్పంచ్ చెప్పారు. తప్పుడు ఆరోపణలు చేసిన ప్రవీణ్ ను తాను వదిలిపెట్టను అని అతనిపై చట్ట రిత్యా చర్యలు తీసుకుంటా నని చెప్పారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో బాధితులకు అండగా శృంగరాయుని పాలెం టిడిపి నాయకులు



కిర్లంపూడి,(పల్నాటి సాక్షి): కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం,కిర్లంపూడి మండలం శృంగరాయుని పాలెం గ్రామంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆదేశాలతో గ్రామ సర్పంచ్ పట్టు చంటిబాబు,ఎంపీటీసీ గరగ గోవింద్,సీనియర్ తెలుగుదేశం నాయకుడు గోడె బాల,మాజీ సర్పంచ్ తిరుమల్ల సత్యానందం,ఉప సర్పంచ్ బొజ్జపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మొంథా తుఫాను ప్రభావంతో వరద ముంపు పొంచి ఉండవచ్చునేమోనని సమాచారంతో పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేసి రెండు రోజులు సుమారు 400 మందికి భోజన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుఫాన్ తీవ్రత తగ్గుముఖం పట్టిన ఏలేరు జలాశయం నుండి వరద ముంపు గ్రామానికి పొంచి ఉందని,అధికారుల ఆదేశాలు పాటిస్తూ గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బొజ్జపు నాగేశ్వరావు,గోడే బాసు,మాజీ ఎంపిటిసి అల్లుమల్ల వెంకటేశ్వర్లు,జనసేన నాయకులు,కిర్లంపూడి రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్యదేవి,పంచాయతీ కార్యదర్శి కిడారి జ్యోతి మరియు రెవెన్యూ సిబ్బంది,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## తిరువూరులో పునరావాస కేంద్రల్లో సిపిఐ సమీక్ష



పల్నాటిసాక్షి ప్రతినిధి/ తిరువూరు ఎన్టీఆర్ జిల్లా, తిరువూరు: ఇటీవల భారీ వర్షాలకు గురై నివాసాలను కోల్పోయిన బాధితుల కోసం తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను సిపిఐ నాయకులు సందర్శించారు. కేంద్రాలలో త్రాగునీరు, భోజన వసతులు ఎలా ఉన్నాయో పరిశీలించి, అధికారులను ప్రశ్నించారు. పునరావాస కేంద్రాల్లో తాత్కాలికంగా ఉంటున్న వారికి జలుబు, జ్వరముతో బాధపడేవారికి అందిస్తున్న వైద్య సేవలు, మందులు, ఫస్ట్ ఎయిడ్ సదుపాయాలపై వైద్య సిబ్బందిని అడిగి వివరాలను తెలుసుకున్నారు. మున్సిపాలిటీ ఉద్యోగులు పునరావాస కేంద్రాల్లో నిరంతరం పనిచేస్తూ పరిసరాలను శుభ్రంగా ఉంచడాన్ని సిపిఐ నేతలు అభినందించారు. కేంద్ర పరిశీలనకు వచ్చిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి అట్లూరి సింధూర గారిని సిపిఐ బృందం కలిసి, బాధితులకు దుప్పట్లు, చాపలు పంపిణీ చేయాలని సూచించారు. బాధితుల రక్షణకై నిత్యం కేంద్రాన్ని పర్యవేక్షిస్తున్న పోలీసులు, వైద్యాధికారులు, మున్సిపాలిటీ సచివాలయ సిబ్బంది అధికారులపై సిపిఐ నాయకులు ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్కే నాగుల్ మీరా, సిపిఐ తిరువూరు పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్కే మీరా , అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు

## వరద ముంపు ఈదుముడి. మట్టిగుంట గ్రామాలలో పర్యటించిన - మాజీ మంత్రి మేరుగు నాగార్జున



నాగులుప్పలపాడు/ అక్టోబర్ 29.పల్నాటి సాక్షి సంతనూతలపాడు నియోజకవర్గం లో వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన మాజీ మంత్రి. మేరుగు నాగార్జున మొంథా తుఫాన్ కారణంగా నాగులుప్పలపాడు మండలం మట్టిగుంట, ఈదుముడి మద్దిరాల ముప్పాళ గ్రామాలలో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన మాజీ మంత్రి మేరుగు నాగార్జున ప్రభుత్వం వెంటనే స్పందించి తుఫాన్ కారణంగా నీట మునిగిన పంట పొలాలను అధికారులు పరిశీలించి రైతులకు తగిన సహాయం అందించి వారికి కొంత ఉపశమనం కలిగించేల చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి మేరుగు నాగార్జున అధికారులను కోరినారు.

## దొనకొండ మండలంలోని వరదలు కారణంగా పలువురు యాచాకులకుఆల్పాహారం అందించిన - బిసి నాయకులు. బ్రాహ్మయ్య యాదవ్



దొనకొండ అక్టోబర్ 29.పల్నాటి సాక్షి తుఫాన్ ప్రభావంగా నిరాశ్రయులైన పలువురు పేదలకు దర్శి టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆదేశాల మేరకు మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు టిడిపి నాయకుడు బత్తుల బ్రహ్మయ్య ఉదయం వర్షం నిలకడగా నిలిచిన అనంతరం ఆకలితో అల్లాడుతున్న పేదలకు సొంత నిధులతో టిఫన్ అందించడం జరిగింది.

## పంట నష్టపోయిన కౌలు, అన్నదాతలకు కూటమి ప్రభుత్వం అండ



కాకినాడ రూరల్ టీడీపీ నేతలు నులుకుర్తి, డాక్టర్ చప్పిడి కరప, పల్నాటి సాక్షి :- మొంథా తుఫాను కారణంగా పంట నష్టపోయిన కౌలు, రైతులకు కూటమి ప్రభుత్వం అన్నివేళలా అండగా ఉంటుందని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, రాష్ట్ర శెట్టిబలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు వారు బుధవారం కరప మండలంలోని కూరాడ, వాకాడ, యండమూరు, గొర్రిపూడి(మంత్రాలతూము) గ్రామాల్లో తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు, గాలివానల కారణంగా నేలకొరిగిన, నీట మునిగిన పంట పొలాలను స్వయంగా పరిశీలించారు. ?ఈ సందర్భంగా వారు రైతులు ఎవరూ అధైర్య పడవద్దనీ, తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. రైతులు క్రాప్ ఇన్సూరెన్స్ చేయించుకున్న వివరాలతో ఒక నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఫోన్ చేసి కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కరప మండలంలో ఖరీఫ్ సాగులో సుమారు 2850 ఎకరాల్లో వరి పంటలు పడిపోయినట్లు గుర్తించినట్లు తెలిపారు. తుఫాను కారణంగా కౌలు రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో పంటల పరిశీలనలను క్షేత్రస్థాయిలో నిర్వహిస్తూ, నష్టపోయిన కౌలు రైతులకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్నదాతలు కలత చెందవద్దని, కౌలు రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని వారు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు దేవు వెంకటేశ్వర్రావు (వెంకన్న), సర్వసిద్ధి ఏడుకొండలు, మేడిశెట్టి పాండురంగ, సింహాచలం, బొమ్మతి చిట్టిబాబు, మారెళ్ళ ఈశ్వరరావు, పాలిక శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## రద ప్రభావిత ప్రాంతాల్లో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పర్యటన..



మార్కాపురం అక్టోబర్ 29.పల్నాటి సాక్షి మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. ప్రొద్దున్నే ఏడు గంటలకు మార్కాపురం పట్టణంలోని భగత్ సింగ్ కాలనీలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయక మోకాల్లోతు నీళ్లల్లో కాలనీలో పర్యటించి ప్రతి ఒక్కరి యోగక్షేమాన్ని తెలుసుకొని నిరు నివాస ప్రాంతాల్లో నిలవకుండా అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు అందజేశారు. అనంతరం గుండ్లకమ్మ నది నుండి మార్కాపురం చెరువుకు వచ్చే సప్లై ఛానల్ ను పరిశీలించి చెత్త పేరుకుని ఉన్నచోట స్వయంగా దగ్గరుండి దానిని తీయించి నిరు సక్రమంగా చెరువుకు చేరే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మార్కాపురం మండలంలోని తిప్పాయపాలెం గ్రామంలో పొలాల నుంచి వచ్చే నీరు నివాస ప్రాంతాల్లో చేరడంతో దాన్ని పరిశీలించి నీటిని ఖాళీ చేయించారు. అనంతరం మార్కాపురం మండలంలోని మాలివంతినిపాడు, భూపతి గ్రామాల్లో పర్యటించి నివాస ప్రాంతాల్లో ఉన్న నీటిని ఖాళీ చేయించడానికి అధికారులకు మరియు తెలుగుదేశం నాయకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 25 సంవత్సరాల్లో లేనివిధంగా ఈ ప్రాంతాన్ని వర్షపు నీరు ముంచెత్తిందని ప్రజలు కొంత సమన్వయం పాటించాలని రెవిన్యూ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది ఇతర శాఖల సమన్వయంతో దీనిని అధిగమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, తెలుగుదేశం నాయకులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

## సమన్వయంతో తుఫాను సహాయక చర్యలు ప్రాణనష్టాన్ని తగ్గించాం.. ప్రజలకు భరోసా కల్పించాం

- పునరావాస శిబిరాల్లో ఉన్నవారికి ఆర్థిక సహాయం, నిత్యవసరాలు
- మంత్రి వాసంశెట్టి సుభాష్




రామచంద్రపురం, పల్నాటి సాక్షి :- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపు, వాతావరణ శాఖ హెచ్చరిక లు, అధికార యంత్రాంగం సమన్వయంతో మో%శీ%తా తుఫాన్ ను సమర్థవంతంగా ఎదుర్కొన్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. బుధవారం ఆయన ఓదూరు గ్రామంలో తుఫానుకు నేలవారిన పంట పొలాలను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. తుఫాను పట్ల వాతావరణ శాఖ ముందే హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని, ప్రజలను అప్రమత్తం చేయడం ద్వారా ప్రాణ నష్టం జరగకుండా కాపాడుకున్నాం అన్నారు. తుఫాను ముందస్తు చర్యలతో పాటు, 8 నెలలు దాటిన గర్భిణీ స్త్రీలను హాస్పిటల్స్ లో చేర్చడం, వృద్ధులు , పిల్లలు పట్ల ప్రత్యేక శ్రద్ధ, లక్షల మందిని తుఫాను సహాయక శిబిరాల్లో చేర్చి వారికి అన్ని సదుపాయాలు కల్పించడం, 24/7 నిరంతరం సీఎం చంద్రబాబు, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికార యంత్రాంగం అందరూ పరిస్థితులు సమీక్షిస్తూ జాగ్రత్తలు తీసుకోవడం వల్ల నష్టాన్ని తగ్గించ గలిగామన్నారు. ఇది ఖచ్చితంగా సీఎం చంద్రబాబు నాయుడు లాంటి అత్యంత సమర్థ నాయకుడు మైక్రో లెవెల్ మేనేజ్మెంట్ చేయగలగడం వల్లనే సాధ్యమైంది అన్నారు. అలాగే పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న వారికీ కూటమి ప్రభుత్వం ఒక్కొక్కరికి మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం, 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ ఆయిల్, కేజీ పంచదార, కేజీ బంగాళదుంపలు, కేజీ ఉల్లిపాయలు వంటి నిత్యవసరాలు ఇచ్చేందుకు నిర్ణయించిందన్నారు. తుఫాను కారణంగా పనులు లేని కుటుంబాలకు ఆర్థిక సహాయం ఉపాయోగ కరంగా ఉంటుందన్నారు. అలాగే మత్స్యకారులకు, చేనేత కార్మికులకు 50 కేజీల బియ్యం ఇస్తామని మంత్రి సుభాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కలిదిండి మండలంలో పర్యటించిన కామినేని శ్రీనివాస్ ప్రజలు అధైర్య పడవద్దు కూటమి ప్రభుత్వం అండగా ఉంది





కైకలూరు ు పల్నాటిసాక్షి ప్రతినిధి మొంథా తూఫాన్ నెలకొన్న కారణంగా మండలంలో పలుచోట్ల పర్యటించిన శాసనసభ్యులు డా,, కామినేని శ్రీనివాస్ ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గకలిదిడి మండలపడమటిపాలెం బంకు కాలని, సున్నంపూడి, దుంపలకోడు దిబ్బ, చిన్న తాడినాడ గ్రామాలలో పర్యటించారు. అనంతరం కలిదిండి మండలంలో తుఫాన్ బాధితుల కోసం ప్రభుత్వ పాఠశాల నందు మరియు పలు చోట్ల ఏర్పాటు చేసిన పునరావాసకేంద్రాల్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కామినేని గారు మాట్లాడుతు ఎలాంటి విపత్కర పరిస్థితులు వచ్చిన ఎదురకోవటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. అధికారులు కూడా చాలా చక్కగా వారి విధులు నిర్వహిస్తు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూసుకున్నారు. కూటమి నేతలు ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు సమాచారం చేరవేస్తూ తమ వంతు సహాయ సహకారాలు అందించారు. అధికారులు, నాయకులు కలిసి ఎలాంటి ప్రాణ నష్టం కానీ, ఆస్తి నష్టం కానీ కలగకుండా చూసుకున్నారు. డిసిలు, నీటిసంఘం నాయకులు, డ్రైనేజి అధికారులు సమన్వయంతో డ్రైన్ లు, కాలువలు ప్రక్షాళనతో నియోజకవర్గంలో ముంపు శాతం తగ్గిందని తెలిపారు. ముంపుకు గురయ్యిన కొన్ని ప్రాంతాలు త్వరితగతిన సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో బాధితులకు ఆహారం మరియు మెడిసిన్స్ పంపిణి నాణ్యతాలోపం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను నిర్వాహకులు కు నిత్య సరుకులు పంపిణీ



కర్లపాలెం పల్నాటి సాక్షి ప్రతినిధి అక్టోబర్ 29 మాజీ సైనికులు అబ్దుల్ రజాక్ జ్ఞాపకార్థం గా గత కొన్ని సంవత్సరాల నుంచి గ్రామానికి నిరుపేదలకు ఎంతో సహా సహాయ సహకారాలు అందిస్తున్నారు .ఇందులో భాగంగా నేడు రాష్ట్రంలో ముందా తుఫాన్ రావడంతో బాపట్ల జిల్లా బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం కర్లపాలెం గ్రామపంచాయతీలో గృహాల వద్ద నీరు నిలిచిపోయి నిరుపేదలు అవస్థలు పడుతున్నారు వారికి రోజు వారి కూలీ కూడా రావడం దిగనంగా ఉంది. ఈ విషయం తెలుసుకున్న హైదరాబాదు వలి సహకారంతో పదిమంది నిరుపేదలకు నిత్య సరుకులు పంపిణీ చేయడం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారులు కూడా నిరుపేదలను గుర్తించి వారికి చేయూత కల్పించి నిరుపేదలకు అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షేక్ నయిముల్లా, షేక్ సత్తార్ , సయ్యద్ బుడా తదితరులు పాల్గొన్నారు

## ఎవరూ అధైర్య పడవద్దు మీ కోస మేమున్నా
## తుఫాను బాధితులకు భరోసా ఇచ్చిన డా., ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్





కైకలూరు ు పల్నాటిసాక్షి ప్రతినిధి ఈ రోజు అనగా బుధవార%శీ% ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ గారు మొంథా తుఫాన్ కారణంగా ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గ%శీ% పెద్దఎడ్లగాడి వద్ద కొల్లేరు మరియు పుల్లవ డ్రైన్ నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. అనంతరం మణుగునూరు మరియు పెనుమాకలంక గ్రామాల ప్రజలతో సంభాషించిన ఎమ్మెల్యే వారి వద్ద నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కామినేని గారు మాట్లాడుతు ఎవరు అధైర్య పడవద్దని మీకోసం ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని, రెస్క్యూ ఫోర్స్ టీం ని ఏర్పాటు చేసారు అని వారితో పాటు కూటమి నేతలు రేయింబవళ్ళు కష్టపడుతున్నారు అని అన్నారు. వీలైనంత మేరకు పునరావాసాలను ఉపయోగించుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఆహారం మరియు మెడిసిన్స్ అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెల్ల రాంబాబు ఆధ్వర్యంలో కరణం వెంకటేష్ బాబు పుట్టినరోజు వేడుకలు..



చీరాల పల్నాటిసాక్షిఅక్టోబర్ 29, చీరాల నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు పుట్టినరోజు వేడుకలు తెల్ల రాంబాబు ఆధ్యర్యంలో బుధవారం చీరాల మహిళా మండలి లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెల్ల రాంబాబు మాట్లాడుతూ సమాజంలో ఎంతో మంది పేద ప్రజలకు ఎన్నో ఉద్యోగాలు ఇప్పించి ఎంతో మందిని రాజకీయంగా అవకాశాలు కలిపించిన మా పెద్దాయన కరణం బలరాం కృష్ణ మూర్తి వారసుడిగా చీరాల ప్రజలకు అండగా ఉంటూ రాబోయే రోజుల్లో చీరాల నియోజకవర్గం ప్రజలందరి దీవెనలతో ఎంఎల్ఏ గా గెలిచి అసెంబ్లీ లో అడుగు పెట్టాలని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను. అంతే కాకుండా చీరాల ప్రజలకు కరణం వారి కుటుంబం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. చీరాల లో వున్న ప్రజలందరు మంచీ మనస్సుతో ఆశీర్వదించి కరణం వెంకటేష్ బాబు కి మీ అందరి చల్లని దీవెనలు వుండాలని ప్రార్థిస్తున్నాను ఆ భగవంతుడు మా పెద్దాయన కరణం బలరాం కృష్ణ మూర్తి, మరియు కరణం వెంకటేష్ బాబు కు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు అల్లా ఆశీస్సులు, ఏసుప్రభు దీవెనలు, ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మీ రాంబాబు

## ఒమ్మంగి-శరభవరం రోడ్డు తాత్కాలికంగా బ్లాక్ చేసిన అధికారులు

- వాతావరణం అనుకూలిస్తే గురువారం యధావిధిగా రాకపోకలు-ఎస్సై లక్ష్మి కాంతం





ప్రత్తిపాడు,(పల్నాటి సాక్షి): మొంథా తుఫాను ప్రభావం వల్ల కురుస్తున్న భారీ వర్షాలకు చేరుకున్న నీటితో ఒమ్మంగి-శరభవరం రోడ్డు మధ్యలో అధికంగా నీరు పొంగి పొర్లి ప్రవహిస్తున్నందున బుధవారం తాత్కాలింగా బ్లాక్ చేసినట్లు ఎస్సై లక్ష్మికాంతం,ఎమ్మార్వో సూర్యప్రభ,ఎంపీడీవో ఎంవిఆర్ కుమార్ బాబు, సంబంధిత అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ రోడ్డు మార్గం గుండా ప్రయాణించేవారు అత్యవసరమైనచో వేరే మార్గం ద్వారా వెళ్లాలని వారు సూచించారు.వాతావరణం అనుకూలించి వరద ఉధృతి తగ్గి రోడ్డుపై అధికంగా నీరు పారకపోతే గురువారం నుండి రాకపోకలు జరుపుకోవాలని ఈ సందర్భంగా ఎస్సై ఎస్ లక్ష్మికాంతం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## తుఫానుతో ప్రత్తికి అపార నష్టం.. ఆందోళనలో రైతులు






ప్రత్తిపాడు,(పల్నాటి సాక్షి): తుఫాన్ కారణంగా ప్రత్తి పంటకు అపార నష్టం వాటిల్లిందని పంట చేతికందే సమయంలో వర్షం కారణంగా పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రత్తిపాడు మండల వ్యాప్తంగా ప్రత్తి పంట తీసే టైంలో ఈ వర్షాలు పడటం వల్ల ప్రత్తిలో తేమ శాతం పెరిగి ప్రత్తిలో మొక్కలు మొలవడం జరిగిందని అలాగే పక్వానికి వచ్చిన ప్రత్తి కాయలు పూర్తిస్థాయిలో కుళ్ళిపోవడం జరిగిందన్నారు.ఈదురుగాలల బీభత్సంతో పంట నేలమట్టం అయిందని దీనిపై సంబంధిత శాఖ అధికారులు పరిశీలించే పరిహారం అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు

## సామాజిక స్పృహ కలిగిన యుటిఎఫ్ .




కర్లపాలెం పల్నాటి సాక్షి ప్రతినిధి అక్టోబర్ 29 పునరావాస కేంద్రాలలో ఉన్న వారికి అరటి గెలలు పంపిణీ చేసిన ఈపీఎఫ్ సిబ్బంది.. సామాజిక స్పృహ కలిగిన ఉపాధ్యాయుల యూనియన్ యుటిఎఫ్ అని బాపట్ల జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు జే వినయ్ కుమార్ అన్నారు. తుఫాన్ కారణంగా పునరావాస కేంద్రాలలో ఉంటున్న వారికి యుటిఎఫ్ఉపాధ్యాయులు స్పందించి మేము సైతం అని తమ వంతుగా మండల పరిధిలో ఉన్న కర్లపాలెం, ప్యారలి, తుమ్మలపల్లి, పెద్ద పులుగు వారి పాలెం మొదలగు లోతట్టు ప్రాంతాల్లో ఉన్నవారికి అరటి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ ప్రభాకర్, డిప్యూటీ ఎంపీడీవో అయినంపూడి శ్రీనివాసరావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఏ శ్రీనివాసరావు, కోశాధికారి ఎం వెంకటేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్ష ,కార్యదర్శులు వై వి నారాయణ, బివి శ్రీనివాస్, ఇన కొల్లు పోలీసు రావు, గణపతి రెడ్డి, రాఘవేంద్ర, రాజేష్, శ్రీనివాసరెడ్డి. బి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి సునీత, తదితరులు పాల్గొన్నారు.

## కిర్లంపూడి- రాజుపాలెం రోడ్డులోనేలకొరిగిన చెట్లను తొలగించడంలో పోలీసుల చొరవ




కిర్లంపూడి,(పల్నాటి సాక్షి): మొంథా తుఫాన్ ప్రభావం వల్ల వీచిన గాలులకు బుధవారం ఉదయం కిర్లంపూడి నుండి రాజుపాలెం వెళ్లే దారి మధ్యలో భారీ వృక్షాలు కుప్ప కూలింది.అదే సమయంలో జగపతినగరం నుండి ప్రతిపాడు వెళ్లే రహదారిలో విద్యుత్ వైర్లపై తాటి చెట్టు పడిపోయింది.దీంతో ఆయా మార్గాలలో భారీగా రాకపోకలు స్తంభించిపోయాయి.విషయం తెలుసుకున్న జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్,ట్రైనీ ఎస్సై ఎం రాజా,పలువురు సిబ్బంది స్వయంగా చెట్లను తొలగించే కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారు.దీంతో ట్రాఫిక్ సమస్యకు మార్గం సుగమం అవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.మొంథా తుఫానుకు కూలిన భారీ వృక్షాలను తొలగించేందుకు పోలీసులు చూపించిన చొరవకు పలువురు ప్రజలు అభినందించారు.

## తిరువూరు లో విలేకర్లు, హెల్పింగ్ హాండ్స్ సభ్యుల వినూత్న కార్యక్రమం




పల్నాటిసాక్షి ప్రతినిధి/ తిరువూరు యన్ టీ ఆర్ జిల్లా తిరువూరు సమైక్య ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు కీర్తిశేషులు శ్రీ మల్లాది సూర్యప్రకాశరావు గారి జ్ఞాపకార్థంగా రేపు అనగా అక్టోబర్ 30వ తేదీన నిర్వహించబోయే కార్యక్రమం నేపథ్యంలో, తిరువూరు నియోజకవర్గానికి చెందిన విలేకర్లు మరియు హెల్పింగ్ హాండ్స్ బ్లడ్ గ్రూప్ సభ్యులు కలసి కట్టుగా ముందుకొచ్చారు. ఆయన జ్ఞాపకార్థ కార్యక్రమానికి అయ్యే ఖర్చుల్లో తమ వంతు సహాయంగా వారు కూరగాయలు, అవసరమైన సరుకులు సూర్యప్రకాశరావు గారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సూర్యప్రకాశరావు గారి కుటుంబ సభ్యులు విలేకర్లు మరియు హెల్పింగ్ హాండ్స్ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక పాత్రికేయులు, సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావంతో తిరువూరు రాజుపేట-2 సచివాలయం పరిధిలో నాల్గవ వార్డులో సమస్య పరిష్కారం



పల్నాటిసాక్షి ప్రతినిధి/తిరువూరు మెంథా తుఫాన్ ప్రభావంతో రాజుపేట రెండవ సచివాలయం పరిధిలోని నాల్గవ వార్డులో తోకపల్లి బైపాస్ వద్ద డేరాలు వేసుకొని నివసిస్తున్న ప్రజల ఇళ్లలోకి వర్షపు నీరు చేరిన విషయం తెలిసిన వెంటనే వార్డు పెద్దలు వెలుగోటి ఆదినాయణ గారు, పాలెం గోపాలరావు గారు, గుంజి రాంబాబు గారు, సచివాలయం %ఎ=వా%, సిబ్బంది, దత్తత కానిస్టేబుల్ మేడమ్, అంగన్‌వాడీ టీచర్‌లతో కలిసి మాట్లాడి పరిస్థితులను పరిశీలించారు. తక్షణమే చర్యలు తీసుకుని %జీజదీ% సాయంతో నీటి నిల్వలను తొలగించి, ప్రజల ఇళ్లలోకి నీరు చేరకుండా చర్యలు చేపట్టారు. ఈ తక్షణ స్పందనకు స్థానిక ప్రజలు వార్డు పెద్దలు, సచివాలయ సిబ్బంది, పోలీస్ విభాగం మరియు అంగన్‌వాడీ టీచర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏలేరు జలాశయాన్ని ఎమ్మెల్యే సత్యప్రభతో కలిసి పరిశీలించిన రాజ్యసభ ఎంపీ సానా సతీష్




ఏలేశ్వరం,(పల్నాటి సాక్షి): మొంథా తుఫాను ప్రభావంతో నిండుకుండలా మారిన కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,ఏలేశ్వరంలో ఉన్న ఏలేరు జలాశయాన్ని,అప్పన్నపాలెం బ్రిడ్జిని రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్,ఏలేరు ప్రాజెక్ట్ చైర్మన్ బస్వా వీరబాబు,మాజీ జడ్పీ ప్రతిపక్ష నేత తోట నవీన్,సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏలేరు జలాశయం దిగువన ఉన్న ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తామని ఎంపీ సానా సతీష్ మీడియాతో అన్నారు.తుఫాన్ సందర్భంగా సహాయక చర్యలు చేపట్టి సమర్ధవంతంగా పని చేసిన అధికారులని,సిబ్బందిని ఎంపీ సానా సతీష్ అభినందించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్ళి ఏలేరు ఆధునీకరణ పరిష్కారం దిశగా పనిచేస్తామని అన్నారు.అలాగే అప్పన్నపాలెం బ్రిడ్జి కూలిపోవటం వల్లఅప్పనపాలెం,జగ్గంపేట,ఇర్రిపాక,మామిడాడ గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయని స్థానికులు తెలియజేయడంతో పంచాయతీ రాజ్ శాఖ రూ.14 కోట్ల అంచనా వ్యయంతో వంతెన పునరుద్ధరణ ప్రతిపాదనలను సిద్ధం చేసిందని,ప్రభుత్వం నుండి త్వరితగతిన అనుమతులు తెచ్చి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ,జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబీ,మండల పార్టీ అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు,నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య, సీనియర్ నాయకుడు పర్వత సురేష్, కిర్లంపూడి ఎంపీపీ తోట రవి,కౌన్సిలర్లు బొద్దిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి,కోణాల వెంకటరమణ,ఎండగుడి నాగబాబు,కూటమి నాయకులు భూపాలపలట్నం ప్రసాద్,అంబటి బుజ్జి,వెలుగుల నాని,చిక్కాల లక్ష్మణరావు,కరణం సుబ్రహ్మణ్యం, జిగటాపు సూరిబాబు నూకతాటి ఈశ్వరుడు,పలివెల శ్రీనివాస్,సూతి ప్రభాకర్,రుచి

Edited, Printed, Published & Owned by : NAMBURI CHINNA SAIDAIAH, VRO Colony, RAJUPALEM (P & M), SATTENAPALLI, PALANADU (Dist.), AP (State) and Printed at M/s VASANTH PRINTERS, 2-348/40, Main Road, MULAPALEM, GUNTUR- 515591, AP and Published at RAJUPALEM (P & M), SATTENAPALLI, PALANADU (Dist.) (A.P), Editor : NAMBURI CHINNA SAIDAIAH, RNI/APTEL/2023/85189, E-mail : namburi.saidarao@gmail.com, Cell: 8919255756, 9866374146